# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily


www.prajabhoomi.com




ఢిల్లీ నేరాలకు రాజధానిగా మారింది.. అమిత్ షాకు కేజ్రీవాల్ లేఖ


ఏలూరు | సంపుటి:01 | సంచిక:05 | ఆదివారం | డిసెంబర్ 15, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa,Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana

# జమిలి అమల్లోకి వచ్చినా..

# 2029లోనే ఎన్నికలు

**-సీఎం చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

జమిలీ బిల్లు అమల్లోకి వచ్చినా ఎన్నికలు జరిగేది మాత్రం 2029లోనే అని స్పష్టం చేశారు చంద్రబాబు . ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించామన్నారు. జమిలీపై అవగాహన లేని వైసీపీ పబ్బం గడుపుకోవటానికి ఏదిపడితే అది మాట్లాడుతోందని మండిపడ్డారు. 2027 లోనే ఎన్నికలొస్తాయని వైసిపి చెప్పుకోవడం వారి అవగాహనా రాహిత్యమని అన్నారు.తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన నేటి ఉదయం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, వైసీపీ నేతల మాటలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయాయన్నారు. వాళ్లు చేసే డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశా లలు, పాఠశాలలతో పాటు ప్రతీ చోటా దీనిపై చర్చ జరగాలన్నారు. విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలని చెప్పారు. 1996 నాటి ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు, 2020 నాటి పరిస్థితులు బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరి కళ్లకూ కనిపిస్తున్నాయన్నారు. 2047లోనూ ఇదే పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒకరోజు పెట్టి వదిలేసే కార్యక్రమం కాదన్నారు. భవిష్యత్తుతరాల బాగు కోసం చేసే ఈ ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలని అన్నారు. రేపటి తరం భవిష్యత్తు కోసమే ఈ విజన్ 2047 అని స్పష్టం చేశారు. సాగునీటి సంఘాలు, సహకార, ఇతరత్రా ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామన్నారు. ఈసారి పెట్టే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఎన్నో మార్పులు తీసుకొస్తామని.. సుదీర్ఘ సమీక్షలకు తావివ్వకుండా ప్రశ్నలు – సమాధానాల రూపంలో దీనిని నిర్వహిస్తామన్నారు. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చించాల్సిన అంశాలపై అజెండా పంపి వాటిపై సమాధానాలు కోరతామని అన్నారు. తద్వారా సమయాన్ని సద్వినియోగం జరగటంతో పాటు మంత్రులు – అధికారుల మధ్య ఇంట్రాక్షన్ పెరుగుతుందన్నారు.ఇది ఇలా ఉంటే బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వాణీ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరడంపై సీఎం స్పందిస్తూ.. ఆసుపత్రిలో చేరిన ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. అద్వానితో తనకు దశాబ్దాల కాలం నుంచి అనుబంధం ఉందన్నారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అద్వాణీ సహకారం మరువలేనిది అని అన్నారు.కాగా..పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. అనంతరం అందుబాటులో ఉన్న ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. సాగునీటి సంఘాలు, సహకార ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. చంద్రబాబు భేటీలో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, దేవినేని ఉమా, చినరాజప్ప, అశోక్ బాబు తదితరులు ఉన్నారు.

## పదవులు తప్ప ఊరికే పార్టీలో ఉన్నామంటే కుదరదు

-సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించింది

-పార్టీ సభ్యత్వ సంఖ్య 73 లక్షలకు చేరుకుంది

-టాప్-5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి

-ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలను అభినందించిన చంద్రబాబు

2

-కొందరు పదవులు వచ్చేశాయని పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారు : సీఎం చంద్రబాబు

## బీజేపీ అగ్రనేత అద్వానీకి అస్వస్థత.. అపోలో ఆసుపత్రిలో చికిత్స



## ఈ నెల 16న లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

2







## ఉరవకొండలో మెగా జాబ్ మేళా

-మెగా జాబ్ మేళా నిరుద్యోగులు ఉపయోగించుకోవాలి

-రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

2

## నూతన శోభను సంతరించుకుంటున్న ఏలూరు రైల్వే స్టేషన్



-ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషితో అమృత్ భారత్ పథకం కింద రూ.21 కోట్లు మంజూరు చేసిన కేంద్రం.

-శరవేగంగా జరుగుతున్న ఆధునికీకరణ పనులు

-అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎంపీపై ప్రశంసల వర్షం కురిపిస్తున్న ఏలూరు పార్లమెంట్ ప్రజలు



## ఏపీలో 1200 మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ కెపాసిటీ ప్రాజెక్టు

### చంద్రబాబుతో ఎస్ఏఈఎల్ ప్రతినిధుల భేటీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల తెచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024కి అంతర్జాతీయ స్థాయిలో స్పందన వస్తోంది. ఈ క్రమంలోనే.. ఆంధ్రప్రదేశ్‌కు మరో అంతర్జాతీయ పరిశ్రమ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీలో ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పెట్టుబడులు పెట్టను న్నట్లు సమాచారం. ఏపీలో ఎస్ఏఈఎల్ 1200 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్ నిర్మాణం చేపట్టనుంది. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఎస్ఏఈఎల్ ప్రతినిధులు ఇటీవల ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీలో ఏపీలో సోలార్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, చెత్త నుంచి విద్యుత్ తయారీ కార్యక్రమాలు, సోలార్ ప్యానెళ్ల తయారీ రంగం గురించి చర్చించారు. అనంతరం ఏపీలో 1200 మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ కెపాసిటీ ప్రాజెక్టు చేపట్టాలని ఎస్ఏఈఎల్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. అనంతరం ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో SAEL Industries Ltd ప్రతినిధులు శనివారం భేటీ అయ్యారు. ఈ విషయాన్ని నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారు.


మిగతా 2లో




## చంద్రబాబు మళ్ళీ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు..

విజన్ 2047పై షర్మిల సెటైర్లు

2



## పోలియోను అధిగమించి బంగారు పతకం గెలిచిన రెంటి కోట యువకుడు

ప్రజాభూమి

## ఢిల్లీ నేరాలకూ రాజధానిగా మారింది.. అమిత్ షాకు కేజ్రీవాల్ లేఖ

న్యూఢిల్లీ:ఢిల్లీలో పెరుగుతున్న నేరాలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. ఢిల్లీ నేరాలకు కూడా రాజధానిగా మారిందని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో డ్రగ్స్ నేరాలు 350 శాతం పెరిగాయన్నారు. మహిళలపై నేరాలు, హత్యల్లో ఢిల్లీదే మొదటి స్థానమన్నారు. ఢిల్లీలో బాంబు బెదిరింపులు నిత్యకృత్యంగా మారాయన్నారు.బాంబు బెదిరింపుల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ శాంతిభద్రతలపై తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యను వివరించేందుకు తనకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని కోరారు. భారత్‌లోని మెట్రో నగరాలతో పోలిస్తే ఢిల్లీలోనే అత్యధికంగా నేరాలు జరుగుతున్నాయని విమర్శించారు. నేరాల కారణంగా ఢిల్లీకి 'రేప్ క్యాపిటల్', 'క్రైమ్ క్యాపిటల్' అనే కొత్త పేర్లు వస్తున్నాయన్నారు.

# పదవులు తప్ప ఊరికే పార్టీలో ఉన్నామంటే కుదరదు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పనితీరు ఆధారంగానే గుర్తింపు, పదవులు తప్ప ఊరికే పార్టీలో ఉన్నామంటే కుదరదని టీడీపీ నేతలకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు, పార్టీకి సేవ చేయకుండా 30-40 ఏళ్ల నుంచి పార్టీలో ఉన్నామని పదవులు ఇమ్మనటం సరికాదని అన్నారు. కొందరు ఎమ్మెల్యేలు అయిపోయామనో, పదవులు వచ్చేశాయనో పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ వల్లే మంత్రైనా, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులనే విషయం గ్రహించి ప్రవర్తించాలని తేల్చిచెప్పారు. పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేస్తేనే రాజకీయాల్లో కొనసాగుతారని వెల్లడించారు. ఈ క్రమంలో పార్టీ ముఖ్య నేతలతో సీఎం సమావేశం నిర్వహించారు.సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. అక్టోబర్ 26న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కాగా నేటికి ఆ సంఖ్య 73 లక్షలకు చేరింది. సభ్యత్వాల నమోదుపై పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సభ్యత్వ నమోదు అంశాలను నేతలు చంద్రబాబుకు వివరించారు. నేటికి దాదాపు 73 లక్షల మంది సభ్యత్వం తీసుకోగా ఇందులో 85 వేల మంది తెలంగాణ నుంచి పొందారని తెలిపారు. సభ్యత్వ నమోదులో టాప్ 5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు ఉన్నాయని నేతలు సీఎంకు చెప్పారు.సంక్షేమంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ఎంపవర్: సభ్యత్వ కార్యక్రమంపై సీఎం చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వ కార్యక్రమంతో పార్టీకి బలమైన కార్యకర్తల ఆర్మీని తయారు చేస్తామని సీఎం అన్నారు. ప్రతి నలుగురిలో ఒకరు తెలుగుదేశం సభ్యత్వం పొందే పరిస్థితి రావాలని అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలకు సంక్షేమం అందించడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ఎంపవర్ చేసే కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్, అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యత క్రమంలో అందించడం ద్వారా ఆర్థికంగా వాళ్లు నిలదొక్కుకునే కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని సీఎం అన్నారు.కేవలం వెల్ఫేర్ మాత్రమే కాకుండా కార్యకర్తల తలసరి ఆదాయం పెంపునకు చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు.

దీనిపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కష్టపడి పని చేసిన వారికి మెరిట్ పద్ధతిలో పదవులు ఇవ్వడంతో పాటు ఆయా కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే కార్యక్రమం పార్టీలో అన్ని స్థాయిలో జరుగుతుందన్నారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులో భాగంగా నీరు-చెట్టు, నరేగా బిల్లులను నిలిపివేసిందని, ఇప్పటికే కొంత మేర బిల్లులు ఇచ్చామని మిగిలిన మొత్తం కూడా త్వరలో చెల్లిస్తామని సీఎం చెప్పారు. నాడు-నేడు పనులు చేసి బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నవారి సమస్యల పరిష్కారాన్ని ముగ్గురు మంత్రులకు అప్పగిస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు ఈ అంశంపై ఎప్పటికప్పుడు చర్చించి ప్రభుత్వం నుంచి నిబంధల ప్రకారం బిల్లులు మంజూరు అయ్యేలా చూసే బాధ్యతను సీఎం చంద్రబాబు అప్పగించారు.

# ఈ నెల 16న లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

న్యూఢిల్లీ: 'ఒకే దేశం - ఒకే ఎన్నికలు' బిల్లు ఈ నెల 16న లోక్‌సభ ముందుకు రానుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెడుతున్నారు. దీంతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2024ను కూడామేఘ్‌వాల్ ప్రవేశపెట్టనున్నారు.లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే రాజ్యాంగ సవరణ బిల్లుకు ఈ నెల 12న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాలను అసెంబ్లీలతో అనుసంధానించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లు సహా రెండు ముసాయిదా చట్టాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో జమిలి ఎన్నికల అమలులో ఓ కీలక ముందడుగు పడినట్లు అయింది.అయితే, కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీల ఏకకాల ఎన్నికలపై మాత్రమే కేంద్రం దృష్టి సారించింది. స్థానిక సంస్థలు ఎన్నికలకు సంబంధిచి ప్రస్తుతానికి దూరంగా ఉండాలని కేబినెట్ నిర్ణయించింది.

**జమిలికి విపక్షాలు నో...**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ జమిలి ఎన్నికలను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇది సమాఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టు అంటూ ఘాటుగా విమర్శిస్తున్నాయి. దీనిపై స్పందించిన కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ దిగ్విజయ్ సింగ్ ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. "ఒకవేళ ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల్లో కూలిపోయినా లేదా మెజారిటీ కోల్పోతే- ఆ రాష్ట్రం, ప్రభుత్వం లేకుండా మిగతా నాలుగున్నర సంవత్సరాలు ఉంటుందా? అది ఈ దేశంలో సాధ్యం కాదు. ఇప్పటివరకు ప్రభుత్వాలు తమ ఐదేళ్ల కాలాన్ని ఉపయోగించుకున్నాయి. కానీ ఇక ముందు కొన్ని ప్రభుత్వాలు రెండున్నరేళ్లకు, కొన్ని చోట్ల మూడేళ్లకు కూలిపోతాయి. 6 నెలల కన్నా ఎక్కువ సమయం ఏ రాష్ట్రంలోనూ ఎన్నికలు వాయిదా వేయకూడదు." అని సింగ్ అన్నారు. జమిలి ఎన్నికల బిల్లు ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని, దాన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీ- జేపీసీకి పంపించాలని మరో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు."జమిలి ఎన్నికల బిల్లును జేపీసీక సిఫారసు చేయాలి. అక్కడి దీనిపై చర్చలు జరుగుతాయి. ఈ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నట్లు గతేడాదే మా పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింగ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీకి రాసిన లేఖలో స్పష్టం చేశారు." అని జైరాం రమేశ్ తెలిపారు.

# ఏపీలో 1200 మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ కెపాసిటీ ప్రాజెక్టు

మొదటిపేజీ తరువాయి

ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ ఎండీ సుఖ్‌బీర్ సింగ్‌తో భేటీ జరిగిందన్న నారా లోకేష్.. ఏపీలో ఎస్ఏఈఎల్ రెండు దశల్లో 1200 మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ కెపాసిటీ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. తొలివిడతగా 600 మెగావాట్ల ప్రాజెక్టు చేపట్టనున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలే క్లీన్ ఎనర్జీ పాలసీ తీసుకువచ్చిందన్న నారా లోకేష్.. ఈ పాలసీ తెచ్చిన తర్వాత వస్తున్న తొలి ప్రాజెక్టు ఇదేనంటూ సంతోషం వ్యక్తం చేశారు.అలాగే చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్రణాళికపైనా ఎస్ఏఈఎల్ ప్రతినిధులతో చర్చించామన్న నారా లోకేష్.. వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి విద్యుత్ తయారు చేసే అంశంపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఎన్డీబీ బ్యాంక్ ప్రతినిధులతోనూ నారా లోకేష్ భేటీ అయ్యారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనూ ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రతినిధులు భేటీ అయ్యారు. సచివాలయంలో చంద్రబాబును కలిసిన ఎన్డీబీ బ్యాంక్, ఎస్ఏఈఎల్ ప్రతినిధులు వివిధ అంశాలపై చంద్రబాబుతో చర్చించారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో లీడింగ్ కంపెనీలు అయిన ఎస్ఏఈఎల్ ప్రతినిధులతో భేటీ కావటం సంతోషంగా ఉందన్న సీఎం చంద్రబాబు.. ఏపీలో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై చర్చించినట్లు ట్వీట్ చేశారు.

## పోలియోను అధిగమించి బంగారు పతకం గెలిచిన రెంటి కోట యువకుడు

ప్రజాభూమి పలాస:

పుట్టుకతోనే పోలియో బారిన పడిన నిరుపేద కుటుంబానికి చెందిన రెంటికోట గ్రామంలో మంత్ర లోకేష్ అనేయువకునికిస్పోర్ట్స్ అంటే మక్కువ అది గమనించిన స్థానిక స్కూల్ పి ఈ టి లోకేష్ అబ్బాయిని అట్లాంటిక్స్ లో శిక్షణఇచ్చారు మనోధర్యంతో శ్రమించి తన వైఖల్యాన్ని మరిచి థాయిలాండ్ లో జరిగిన అంతర్జాతీయ పార అట్లాంటిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించాడు ఈ క్రీడాకారుడిని రెంటికోట ఊరు పెద్దలు సాలువుతో సత్కరించి సన్మానం చేశారు

# ఉరవకొండలో మెగా జాబ్ మేళా

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

ఉరవకొండలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని, మెగా జాబ్ మేళా నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్ నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఉరవకొండ పట్టణంలో ఉన్న ఎస్.కే. జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉరవకొండలో నేడు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం చేశామని, ఈ మేళాకు 60కి పైగా కంపెనీలు వారి ప్రతినిధులను పంపించడం జరిగిందని అన్నారు. దాదాపు 5,000 మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు వారు సిద్ధంగా ఉన్నారన్నారు.



ఈ మేళాలో 7వ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదివిన వారిపై ప్రధానంగా దృష్టి సారించామని, బాగా చదువుకున్న వారు బయటకు పోయి ఇంటర్వ్యూలలో పాల్గొనగలుగుతారని, 7వ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదివిన వారు పోలేకపోతున్నారని, వారికి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ మెగా జాబ్ మేళాను ఇక్కడికి తీసుకొచ్చామని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రంలోపే కంపెనీలతో జాబ్ సెలక్షన్ ఇంటర్వ్యూలు చేసే ఏర్పాట్లు చేశామన్నారు. ఇది మొదలు మాత్రమేనని, దీనిని రెగ్యులర్ ప్రాసెస్ లో చేస్తూ ఉంటామన్నారు. ఈ మేళాని ఇంతకుముందు సెప్టెంబర్, అక్టోబర్లో ఏర్పాటు చేసేలా ప్రణాళికలు చేశామని, డిసెంబర్లో ఏర్పాటు చేశామని, ఎందుకంటే కంపెనీలను ఎక్కువగా తీసుకు రావాలనే మరింత మంది నిరుద్యోగ యువతి, యువకులకు అవకాశం కల్పిం చాలనే ఉద్దేశంతోనే ఈ మేళాను ఇప్పుడు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ప్రజలు వారి పిల్లల కోసం ఏమి కోరుకుంటున్నారో.. దానిని నెరవేర్చ డమే లక్ష్యంగా పిల్లలను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు పంపించి, ప్రభుత్వ ఖర్చులతో వారికి శిక్షణ ఇప్పించి, వారికి ఉద్యోగాలు వచ్చేలాగా చేయడానికి తాము చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని, ఇలాంటి జాబ్ మేళాలు భవిష్యత్తులో కూడా ఏర్పాటు చేస్తామని, జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని తాము కోరుతున్నామని తెలిపారు. అలాగే ఉద్యో గం రానివారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని మరిన్ని అవకా శాల కోసం మీ నైపుణ్యతను పెంపొందించు కోవాలని తెలిపారు. వివిధ కంపెనీలు ఏర్పా టు చేసిన స్టాల్స్ ను సందర్శించి, మరింత మెరుగ్గా, సులభతరంగా, నాణ్యత తో, పారదర్శకంగా జాబ్ మేళాను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపె నీలలో ఎంపికైన యువతి, యువ కులకు నియామక పత్రాలను మంత్రి చేతుల మీదు గా అందజేశారు. ఎంపికైన యువతి, యువ కులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని.. దానిలో మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, ఉరవ కొండ తహసిల్దార్ మహబూబ్ బాషా, ఆయా శాఖల అధికారులు, ఆయా కంపెనీల ప్రతినిధులు, పెద్ద ఎత్తున నిరుద్యోగులు పాల్గొన్నారు.

# బీజేపీ అగ్రనేత అద్వానీకి అస్వస్థత.. అపోలో ఆసుపత్రిలో చికిత్స

న్యూఢిల్లీ:బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ(మరోసారి అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు ఆయనను హుటాహుటిన ఢిల్లీలోని అపోలో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలుస్తోంది. రెండు నెలల కిందట కూడా అద్వానీ అనారోగ్యానికి గురికావడంతో రెండు రోజుల పాటు ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.

అంతకుముందు ఆగస్టులోనూ ఆయన ఎయిమ్స్‌లో చికిత్స పొందారు. తాజాగా, మళ్లీ అస్వస్థతకు గురికావడంతో అద్వానీ త్వరగా కోలుకోవాలని బీజేపీ శ్రేణులు, ఆయన అభిమానులు ప్రార్ధనలు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం అద్వానీ వయస్సు 97 ఏళ్లు కాగా.. ఆయన వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు.ఈ ఏడాది జూన్ చివరలో ఆయన అస్వస్థతకు గురవడంతో ఎయిమ్స్‌లో చేర్చారు. యూరాలజీ విభాగంలో ఆయనకు చికిత్స అందించారు. ఆ తర్వాత జులై తొలివారంలో మరోసారి అనారోగ్యానికి గురవడంతో అపోలో ఆసుపత్రిలో రెండు రోజుల పాటు చికిత్స తీసుకున్నారు. తర్వాత ఆగస్టులోనూ మళ్లీ ఆయన అస్వస్థతకు గురయ్యారు.ఎల్కే అద్వానీ బీజేపీలో అత్యంత సీనియర్ నేత. ఆ పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరు. ప్రస్తుతం పాకిస్థాన్‌లో కరాచీలో 1927 నవంబర్ 8న జన్మించారు. 1942లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో (RSS)లో చేరారు. తర్వాత జనసంఘ్‌తో రాజకీయాల్లో వచ్చారు. అనంతరం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం నుంచి బీజేపీకి అత్యధిక కాలం జాతీయ అధ్యక్షుడిగా పని చేశారు. 1986-1990 వరకు, 1993-1998 వరకు, 2004 -2005 వరకు జాతీయ అధ్యక్షుడిగా సేవలందించారు. అటల్ బిహారీ వాజ్‌పేయూ ప్రధానిగా ఉన్న సమయంలో 1999-2004 వరకు కేంద్ర హోం మంత్రిగా పనిచేశారు. 2002-2004 మధ్య ఉప ప్రధానిగానూ ఉన్నారు.

# చంద్రబాబు మళ్లీ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

సోషల్ మీడియా వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలపై విమర్శల వర్షం కురిపిస్తున్న ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల.. తాజాగా మరో ట్వీట్ చేశారు. విభజన హామీల అమల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని వైఎస్ షర్మిల సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి ఈ డాక్యుమెంట్ విడుదల చేశారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ 2047 గురించి వైఎస్ షర్మిల సెటైర్లు గుప్పించారు.

విజన్ 2047 పేరుతో చంద్రబాబు మళ్ళీ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారన్న వైఎస్ షర్మిల.. ఆంధ్రప్రదేశ్ దశ - దిశ మారాలంటే కావాల్సింది విజన్లు కాదనీ.. విభజన హామీలని పేర్కొన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపాలంటే కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. దశాబ్దకాలంగా విభజన హామీలను గాలికొదిలేశారని మండిపడ్డారు. విభజన సమయంలో యూపీఏ సర్కారు ఏపీకి ప్రత్యేక హోదా హామీతో పాటుగా.. పోలవరానికి జాతీయ ప్రాజెక్టు హోదా, నూతన రాజధానికి ఆర్థిక సహాయం, వెనుకబడిన జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ, పరిశ్రమల ఏర్పాటు, కడప స్టీల్, దుగరాజపట్నం పోర్టు నిర్మాణం, నూతన రైల్వే జోన్, పెట్రోలియం యూనివర్సిటీ, విశాఖ- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్, హైదరాబాద్ నుంచి విజయవాడ ర్యాపిడ్ రైల్ హామీలు విభజన చట్టంలో ఇచ్చిందని షర్మిల గుర్తుచేశారు

## పోరంకిలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుక... హాజరైన సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు సినీ వజ్రోత్సవ వేడుకను కృష్ణా జిల్లా పోరంకిలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్టులుగా సీఎం చంద్రబాబు, భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరయ్యారు. బీజేపీ ఎంపీ పురందేశ్వరి, సీనియర్ నటి జయప్రద, నటుడు కృష్ణంరాజు అర్ధాంగి శ్యామల, సీనియర్ నిర్మాతలు కేఎస్ రామారావు, డి. సురేశ్ బాబు తదితర సినీ రంగ ప్రముఖులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాభూమి పలాస:

వజ్రపు కొత్తూరు మండలం మర్రిపాడు నీటి సంఘం పరిధిలో నేను టీఎంసీలకు సంబంధించి నీటి సంఘ ఎన్నికల్లో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు అధ్యక్షులుగా అట్టాడ జగన్నాథం ఎన్నికైనట్టు తెలిపిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ రచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కర్ని రమణ ఈ కార్యక్రమంలో దున్న షణ్ముఖరావు గోవింద పాపారావు అక్కడ రఘు అఖిల్ అప్పారావు సత్యం మిగిలిన నాయకులంతా హాజరయ్యారు

## 'అన్నదాతకు అండగా వైసీపీ' నిరసనలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు

**వైసీపీ నాయకులు ధాన్యం బస్తాలతో వెళ్లి ఫొటోషూట్లు చేశారు**

**విమర్శలు గుప్పించిన మంత్రి నాదెండ్ల**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

'అన్నదాతకు అండగా వైసీపీ' పేరిట విపక్ష పార్టీ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కలెక్టరేట్ల వద్దకు ధాన్యం బస్తాలు తీసుకెళ్లి ఫొటోషూట్లు చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గత సీజన్‌లో వైసీపీ ప్రభుత్వం గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీస సేకరణ కూడా చేపట్టలేదని, ఎందుకు చేయలేకపోయారని మంత్రి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపించే విషయంలో చంద్రబాబు సర్కారు ముందుంటుందని, అన్నదాతలకు అండగా నిలుస్తుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ధాన్యం కొనుగోలు విషయంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతన్నలకు బకాయిలు చెల్లించకుండా మోసం చేసిందని, వైసీపీ సర్కారు చెల్లించాల్సిన బకాయిలను కూడా కూటమి ప్రభుత్వమే చెల్లించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా శనివారం ఆయన స్పందించారు.

రైతులకు ఏ ప్రభుత్వం అండగా నిలబడుతుందో జనాలకు తెలుసునని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఖరీఫ్ సీజన్‌లో డిసెంబర్ 13 నాటికి 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారని, అయితే కూటమి ప్రభుత్వం ఈ సీజన్‌లో ఇప్పటికే 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని ఆయన వివరించారు.ఈ ఏడాది సంక్రాంతి పండుగ రాకముందే రైతుల కళ్లల్లో సంతోషం కనిపిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవద్దని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టారని తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ వార్నింగ్ ఇచ్చారు.

అక్టోబర్,



ప్రజాభూమి
కాకినాడ

# కిర్లంపూడి మండలం లో తొమ్మిది మంది ఏలేరు ప్రాజెక్టు కమిటీ నీటి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా భూమి జగ్గంపేట



ఏలేరు ప్రాజెక్టు కమిటీ లో గల ముక్కొల్లు నీటి సంఘం అధ్యక్షులుగా బస్వా వీరబాబు, వీరవరం నీటి సంఘం అధ్యక్షుడిగా తోట సంతోష్ కుమార్, గోనేడ నీటి సంఘం అధ్యక్షుడిగా నీలం శ్రీనివాస్, జగపతినగరం నీటి సంఘం అధ్యక్షుడిగా రాపేటి గణేశ్వరరావు, చిల్లంగి నీటి సంఘం అధ్యక్షుడిగా శరకణం వీర వెంకటరమణ, కిర్లంపూడి నీటి సంఘం అధ్యక్షుడిగా తూము శ్రీరామమూర్తి, తామరాడ నీటి సంఘం అధ్యక్షుడిగా అనుకుల వీర రాఘవరావు, సోమవారం నీటి సంఘం అధ్యక్షుడిగా జ్యోతుల కోటేశ్వరరావు, భూపాలపట్నం నీటి సంఘం అధ్యక్షుడిగా గొంతిన బాబ్జి అనే సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జగ్గంపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతులనెహ్రూ ని, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎన్నికైన నీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ లు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అభ్యర్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నికవటంలో కృషిచేసిన కిర్లంపూడి టిడిపి నాయకులు అందర్నీ అభినందించిన ఎమ్మెల్యే నెహ్రూ. ఈ కార్యక్రమంలో తోట గాంధీ, తోట రవి, చదరం చంటిబాబు, వీరం రెడ్డి కాశి బాబు, తూము కుమార్, భూపాలపట్నం ప్రసాద్, కుర్ల చినబాబు, అనుకుల శ్రీకాంత్, జంపన సీతారామచంద్ర వర్మ జ్యోతుల రాంబాబు, సూరిశెట్టి వెంకట శివ, బోదిరెడ్ల సుబ్బారావు, గంధం ఈశ్వరరావు, మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, గోడే దొరబాబు, గో దేబాల కరణం బోరయ్య, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన వారి కుటుంబాలకు గతంలో వైయస్సార్ బీమా వచ్చేది

ప్రజాభూమి,వి.ఆర్.పురం



గత ప్రభుత్వంలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యులకు వైయస్సార్ భీమా పథకం సచివాలయం ద్వారా లక్ష రూపాయలు అకౌంట్లోకి వచ్చేవి, ఈ ప్రభుత్వంలో ఇప్పుడు ఆ పరిస్థితి కనబడటం లేదని చిన్న మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి కులాలకు, మతాలకు అతీతంగా వైయస్సార్ బీమా లక్ష రూపాయలు నిధులు వారి వారి అకౌంట్లోకి వచ్చేవి, నేటి ఈ ప్రభుత్వంలో ఆ పరిస్థితి కనబడటం లేదు, చనిపోయిన వారి కుటుంబీకులకు ఈ ప్రభుత్వంలో ఎటువంటి ఆర్థిక సాయం అందటంలేదని అన్నారు. ఈ విలీన మండలాల్లో చింతూరు ఆయుర్వేద వైద్యుడు పేదల పాలిట పెన్నిధి డాక్టర్ జమాల్ ఖాన్ జెకేసి ట్రస్ట్ ద్వారా, కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా చనిపోయిన వారి కుటుంబీకులకు ఐదు వేల రూపాయల నగదు వితరణ చేస్తుండటం, అలాగే అగ్ని ప్రమాదాలు సంభవించినా, విపత్తుల కాలంలో ఇల్లు కోల్పోయిన నిరుపేదలకు జమాల్ ఖాన్ అందిస్తున్న సేవలు హర్షించదగినవని, ఏజెన్సీ ఏరియాలోనీ ప్రజలకు ఆయన చేస్తున్న నిర్విరామ సేవలకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ఆయన పేర్కొన్నారు.

## జగ్గంపేట ఏలేరు కాల్వ కమిటీ అధ్యక్షుడిగా గట్టిం జయబాబు ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట ఏలేరు కాలువ కమిటీ అధ్యక్షుడిగా రామవరం గ్రామానికి చెందిన గట్టిం జయ బాబు, ఉపాధ్యక్షుడిగా జగ్గంపేట గ్రామానికి చెందిన వాన శెట్టి ఎరకయ్య, సభ్యులుగా మండపాక పాపారావు, తాండ్రోతు లక్ష్మణరావు, వై బోగుల తమ్మయ్య, శాఖ సుబ్బారావు, కురుమళ్ళ విజయలక్ష్మి, నీలం వీరబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను రాష్ట్ర టిడిపి కార్యదర్శి, ఎస్విఎస్ అప్పలరాజు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వర ఆధ్వర్యంలో కలిసి ఎన్నికల వివరాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ విజయం సాధించిన వారందరినీ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రగ్బీపోటీలు సిద్ధమైన క్రీడాకారులు

ప్రజార్ భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో జిల్లా అసోసియేషన్ చైర్మన్ వి రామన్నరాజు మాట్లాడుతూ 15 16 తేదీలలో గుంటూరు జిల్లా ఫిరంగిపురం లొ జరుగు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ బాలబాలికల టీం ప్రయాణం గుంటూరు జిల్లా ఫిరంగిపురం లో జరుగుతున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ రగ్బీ బాలబాలికల పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టీం ఈరోజు పిఠాపురం నుండి బయలుదేరింది రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న టీమును ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ చైర్మన్ వి. రామన్న రాజు అధ్యక్షులు ఇమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్ ఉపాధ్యక్షులు కేతవరపు కృష్ణ సీఈఓ %ఎ% నాగలింగేశ్వరరావు సభ్యులు లండ సతీష్ బి.నవీన్ వంశీ క్రీడాకారులను అభినందించి క్రీడా పరికరాలు అందించి పంపించారు జిల్లా టీంకు కోచ్ మేనేజర్ గా పిడి శేషు కుమారి. సురేష్ వ్యవహారస్తారని ఆర్గనైజింగ్ కార్యదర్శి పి లక్ష్మణరావు తెలిపారు

## శ్రీ మాణిక్యంబకు రెండు కేజీల వెండి కవచం భహూకరణ
## - సహాయకమిషనర్ దుర్గ భవానికి అందజేత

ప్రజాభూమి ,కాకినాడ జిల్లా రామచంద్రపురం.



దక్షిణ కాశీగా భాషలుతున్న ద్రాక్షారమం శ్రీ భీమేశ్వర స్వామి వారి జన్మదినం పర్వదినాన శనివారం ఇంద్రగంటి ఆంజనేయ శర్మ కుమార్తె కొమరిగరిపట్నం గ్రామాని చెందిన ఎం .ఎస్ .దీప్తి శ్రీమాణిక్యాంబ అమ్మవారికి సుమారు రెండు కేజీల ల వెండి కవచాన్ని అందజేశారు.కవచాన్ని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం సహాయ కమిషనర్ , కార్యనిర్వహణాధికారిణి అల్లు వెంకట దుర్గ భవానికి అందజేసారు. ఈ సందర్భంగా దాత దీప్తిని పలువురు అభినందించారు.

# పిఠాపురం నియోజకవర్గం లో నీటి సంఘాల ఎన్నికలు నెగ్గిన వ్యక్తులను సన్మానించిన వర్మ

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి ఎన్నికలు నెగ్గిన ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ జాయింట్ సెక్రెటరీ నెంబర్లను తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ నీటి సంఘాలు ఎలక్షన్స్ ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అంతా కూడా నామినేటెడ్ అని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం వచ్చాక నీటి సంఘాలు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎక్కడికక్కడ తెలుగుదేశం పార్టీ నూటికి నూరు శాతం ఘననీయంగా నెగ్గడం జరిగింది. అందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో కూడా కూటమి ఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన మరియు బిజెపి పార్టీలు కూడా ఘన విజయం సాధించాయి. తెలుగుదేశం ప్రెసిడెంట్ ఉండే చోట జనసేన వైస్ ప్రెసిడెంట్, అదే జనసేన ప్రెసిడెంట్ ఉండే చోట తెలుగుదేశం వైస్ ప్రెసిడెంట్ అదే విధంగా బిజెపి ప్రెసిడెంట్ ఉండే చోట జనసేన, తెలుగుదేశం ఏదోక పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా నిలబెట్టడం జరిగిందని, ఆ విధంగా ఒకేమాట మీద నిలబడి నీటి సంఘాలు గెలవడం జరిగింది. మరియు నీటి సంఘం ఎన్నికల్లో నెగ్గిన ప్రెసిడెంట్స్, వైస్ ప్రెసిడెంట్స్ మరియు కార్యవర్గం సభ్యులు అందరూ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ అండ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలిపి పూలమాలలు వేసి సాలువతో సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే వర్మ గత 23ఏళ్లు నుండి కూడా రైతుల పక్షాన పోరాడడం జరిగింది. పొలిటికల్ భవిష్యత్తులో 70 శాతం రైతులు తరుపున పోరాడం జరిగిందని, దేని కోసం అనగా ఏలేరు ఆధునీకరణ కోసం, ఆధునీకరణ మొదటి ఫేస్ తెలుగుదేశం హాయాంలో 75 శాతం నిర్మాణం పూర్తి చేసి, ఈ రోజు స్లూయిజ్ లు అన్నీయు కూడా నిర్మాణం చేసి, రైతులు వాలంకలు వేయకుండా నీటి సరఫరా చేసిన పేరు తెలుగుదేశం పార్టీ దని, ఎండిపోయిన పొలాలు కోసం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని తీసుకువచ్చి నియోజకవర్గం మొత్తం సస్య శ్యామలం చేయడం జరిగింది. ముంపుకు గురైన పొలాలు కోసం ఏలేరు ఆధునీకరణ రెండో విడత ఏదైతే ఉందో నిధులు తెచ్చి శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టిన దానిని వైసిపి జగన్ మోహన్ రెడ్డి నిలిపివేసారో దానిని తిరిగి ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మాజీ ఎమ్మెల్యే వర్మ కు మాట ఇవ్వడం జరిగింది. త్వరలోనే ఆ పనులు మొదలు పెట్టడం జరుగుతుందని అన్నారు.నేడు నీటి సంఘాలు ఎలక్షన్ లో కూటమి తరుపున నెగ్గిన ప్రెసిడెంట్స్ , వైస్ ప్రెసిడెంట్ మరియు కార్యవర్గ సభ్యులు అందరూ కూడా రైతుల కష్టాల్లో, రైతుల వెన్నంటి ఉండాలి, రైతులకు ఏ కష్టం వచ్చిన ముందు ఉండే విధంగా రైతుల కుటుంబలో ఒక సభ్యునిగా చేరి రెండు పంటలకు పుష్కలంగా నీరు అందించి, సస్యశ్యామలంగా పంటలు పండే భాద్యత కొత్త నీటి సంఘం కార్యవర్గం తీసుకోవాలని కోరుకుంటూ.. వారందరికీ పేరుపేరున ధన్యవాదములు అదే విధంగా మంచి నీటి సంఘ కార్యవర్గాలను ఎన్నుకున్న పిఠాపురం రైతాంగానికి ధన్యవాదములు తెలుపుతూ ఎల్లపుడూ మీ వెంటే ఉంటామని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మూడు మండలాల శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇర్రిపాక,మామిడాడ, మర్రిపాక, రామవరం గ్రామాల నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజా భూమి జగ్గంపేట



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నీటి సంఘాల ఎన్నికలు జగ్గంపేట మండలం ఇర్రిపాక, మర్రిపాక, మామిడాడ, రామవరం గ్రామాలకు సంబంధించిన ఎన్నికలు ఇర్రిపాక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో జరిగాయి. ఇర్రిపాక గోపాల రావు చెరువుకు చైర్మన్ గా జ్యోతుల ఈశ్వరరావు, వైస్ చైర్మన్ గా జ్యోతుల నాగరాజేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా కులం దాసు పేరంటాలు, దొమ్మేటి రాంబాబు, నెల్లూరి వెంకట అప్పారావు, మాకిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ నియమితులయ్యారు. మామిడాడ సంబంధించి తాళ్లూరు పుష్కర లిఫ్ట్ 6 నీటి సంఘం అధ్యక్షులుగా కుం ద్రపు సూర్యారావు, ఉపాధ్యక్షులుగా బొడ్డు అర్జున్ రావు, సభ్యులుగా బొడ్డు అర్జున్ రావు, కాపురపు నూకరాజు, కేశినేడి రాంబాబు, గుర్రాల సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జి బస్వా చిన్నబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఆశీస్సులతో మామిడాడ, మర్రిపాక, ఇర్రిపాక, రామవరం గ్రామాలకు సంబంధించిన నీటి సంఘం ఎన్నికలు ఏ క గ్రీ వ ం గా ఎన్నుకోవడం జరిగిందని అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసి ఘనంగా సత్కరించారు. ఆయన ఎన్నికైన సభ్యులందరినీ అభినందించారు. ఈ సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఏ సమస్యలున్న పరిష్కరించడానికి రైతులకు సమృద్ధిగా నిర్మించడానికి కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంతం సత్యనారాయణ, జ్యోతుల నాగబాబు, బస్వా చినబాబు, జ్యోతుల సత్యమూర్తి, పంతం తమ్మి రాజబాబు, మరియు మావిడాడ, మరిపాక ,ఇర్రిపాక, రామవరం రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం బహిరంగ సభకు హిందువులు తరలి రావాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో సూర్యరాయ విద్యా గ్రంథాలయంలో శనివారం ఆర్ఎస్ఎస్ తమ్మరాజులు రామచంద్రరావు మాట్లాడుతూ హైందవ శంఖారావం బహిరంగ సభకు హిందువులందరూ కలిపి తరలిరావాలని హిందూ తత్వాన్ని కొలవబతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఇదే విషయంపై మన ఊరు మన బాధ్యత కొండేపూడి శంకర్రావు మాట్లాడుతూ విజయవాడలో జరిగే ఈ మహా కార్యక్రమానికి అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు మరియుది. 5.జనవరి 2025 తేదీన విజయవాడ నందు జరగబోయే "హైందవ శం ఖారావం"బహిరంగ సభకు సంబందించిన గోడ పత్రిక ఆవిష్కరణ చేయబడినది.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రామచంద్రరావు, కొండేపూడి శంకరరావు, పదే వాడు కౌన్సిలర్ అల్లవరపు నగేష్ కాగిత నాగేశ్వరరావు, మురళి, మధు, సుబ్బారావు, శివ, కీర్తి సత్యనారాయణ, పాల్గొన్నారు.

## శ్రీదత్త స్వాముల నగరోత్సవం శ్రీదత్తాత్రేయుడు నామస్వరంతోమారుమోగిన పిఠాపురం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





శ్రీపాద శ్రీవల్లభుడి జన్మస్థానంగా ప్రఖ్యాతిగాంచిన పిఠాపురంలో దత్త జయంతి సందర్భంగా మండల దీక్ష స్వీకరించిన దత్త స్వాములు నేడు దత్త జయంతి సందర్భంగా మాల విరమణ చేశారు. అనంతరం ఇరుముడి ధారణతో పాదగయ ఆలయం దగ్గర నుంచి పిఠాపురం పట్టణ పురవీధుల గుండా నగర ఉత్సవం గావించారు. దత్త నామ స్మరణతో పిఠాపురం బాణాసంచాలతో మేడా తాళాలతో మార్మోగింది. శ్రీదత్తాత్రేయుడి జన్మస్థానం కావడంతో పిఠాపురానికి ఆధ్యాత్మికంగా ప్రత్యేక శోభ సంతరించుకుంది. సుమారు వందలాదిమంది శ్రీదత్తస్వాములు ఇరుముడిని శిరస్సుపై ధరించి పిఠాపురం అంతా నగరోత్సవం నిర్వహించారు. స్వాములు వెంట ఊరేగింపుగా దత్తాత్రేయ స్వామివారిని రథంపై ఊరేగించారు. అనంతరం తిరిగి పాదగయ క్షేత్రానికి స్వాములందరూ చేరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయుడు శ్రీనుకి యూనియన్ సభ్యుల పరామర్శ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం ఎస్ ఎల్ టి మూలపేట



పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ రాయుడు శ్రీను (ఎస్.ఎల్.టి. శ్రీను) మాతృమూర్తి స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగాపిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాయుడు శ్రీనుబాబు (జెమిని శ్రీను) ఆదేశానుసారం అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సభ్యులు అందరూ కలిసి మాతృవియోగంతో బాధపడుతున్న రాయుడు శ్రీను ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు రాయుడు శ్రీనుకి ధైర్యం చెప్పి, యూనియన్ అన్ని విధాల తోడుంటుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రెటరీ వేగా శ్యాంప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బళ్ళ సురేష్, కోశాధికారి కొమ్మనాపల్లి రామకృష్ణ, సభ్యులు సునీల్ కుమార్ యాంద్ర, దాకే సింహాచలం, బి.చిన్నబ్బాయి, దడాల సత్తిబాబు, సాగర్, లోవరాజు, దొరబాబు, ఫణి, ప్రసాద్, కాకి గోవింద్, పుల్లారావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కాట్రావులపల్లి ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు నీటి సంఘం అధ్యక్షులుగా కంటే రామారావు ( బుల్లబు ) ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం కా ట్రా వు ల వ ల్లి గ్రామంలో ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ నీటి సంఘం ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ కూటమి అభ్యర్థిగా పోటీచేసిన కంటే రామారావు అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కుండల గోవిందు 9 మంది టీసీలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. జగ్గంపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో కాట్రావులపల్లి గ్రామ ఏలేరు నీటి వినియోగదారుల సంఘ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని.. నీటినిరైతులకు అన్ని విధాలుగా సమృద్ధిగా పంటలకు నీరు అందే విధముగా చర్యలు తీసుకుంటారని రైతులందరికీ న్యాయం చేసే విధంగా ఈ కమిటీ పని చేస్తుందని అన్నారు. ఉపాధ్యక్షులు కుండల గోవింద్ గారు, డైరెక్టర్లు కంటేవీర వెంకటేశ్వరరావు గారు, చిన్నాల శ్రీను నామాల అర్జునుడు, పైడి ఈశ్వరరావు ఎర్రజర్ల చక్రరావు, రాయుడు శివరామకృష్ణ , కొడవటి సత్యనారాయణ అన్నారు. ఎన్నికైన అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతు నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు శ్రీ ముసిరెడ్డి నాగేశ్వరరావు, సర్పంచ్ సుగుణ రావు , మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య , పంచాయతీ వార్డు మెంబర్లు వెన్నా వీరబాబు రాయుడు శ్రీనివాస్ ధమర్సింగ్ మధు, ఏలేటి ప్రసాద్, పెద్దాడ వెంకన్న , కాటంరెడ్డి భావనదొర , సూరిమిల్లి సత్తిబాబు, కారిచర్ల సత్తిబాబు , దోమడశ్రీను, శివకోటి విష్ణు , తదితరులు పాల్గొన్నారు.



# దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## - ఆదివాసి మెడికల్ అసోసియేషన్ డిమాండ్

ప్రజాభూమి, వేలేరుపాడు



ప్రజా ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్య సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సున్నం శ్రీరాములు దొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పీహెచ్సీలో వైద్యాధికారులు సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి శ్రీరాముల దొర మాట్లాడుతూ ఇటీవల మారేడుమిల్లి పి హెచ్ సి లో సిబ్బందిపై దాడి జరగటం దురదృష్టకరమని పేర్కొన్నారు ఈ విధంగా రాత్రి అనగా పగలనక వైద్య సేవలు అందించే సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రాల వద్ద పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని, సెక్యూరిటీ గార్డులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సూపర్వైజర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్స్, అంబులెన్స్ సిబ్బంది తదితరులంతా పాల్గొన్నారు.

# హైందవ శంఖారావంలో పాల్గొనండి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



చలో విజయవాడ హైందవ శంఖారావం బహిరంగ సభ ఆహ్వానం కొరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ( తపన ఫౌండేషన్) వారు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ గిరిజన మోర్చా అధ్యక్షులు వంకా కాంచనమాల , విశ్వహింద్ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ , పోలవరం బీజేపీ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ ,జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ జీలుగుమిల్లి బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించిన జిల్లా జాయిట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజా భూమి భీమవరం/ కాళ్ల



శనివారం కాళ్ల మండలంలోని సీసాలి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సాగునీటి సంఘాల ఎన్నికల కేంద్రాన్ని జిల్లా జాయిట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పూర్తిచేయాలని, అలసత్వం వహించరాదన్నారు.ఈ సందర్భంలో తహసిల్దార్ జి.సుందర్ సింగ్, ఇరిగేషన్ డి ఈ పి ఎల్ వి వి.సత్యనారాయణమూర్తి, ఆర్ ఐ కె .లక్ష్మీ కిరణ్, తదితరులు ఉన్నారు.

# నీటి సంఘాల అధ్యక్ష పదవులు ఏకగ్రీవం

ప్రజాభూమి, టి.నరసాపురం.



మండలంలో శనివారం నిర్వహించిన నాలుగు నీటి సంఘాలకు అధ్యక్ష , ఉపాధ్యక్ష పదవి ఏకగ్రీవం అయింది. టీ నర్సాపురం నీటి సంఘానికి అధ్యక్షుడిగా కొనకళ్ళ మోహన్ కుమార్, ఉపాధ్యక్షుడిగా సాయిల శ్రీనుబి మక్కిన వారి గూడెం నీటి సంఘానికి అధ్యక్షుడిగా దామిశెట్టి కేశవరావు, ఉపాధ్యక్షుడిగా మక్కిన రామచంద్రరావుబితిరుమల దేవి పేట నీటి సంఘానికి అధ్యక్షుడిగా గండబోయిన అప్పలనారాయణ, ఉపాధ్యక్షుడు చింతపల్లి రామారావుబిఅప్పుల రాజు గూడెం నీటి సంఘానికి అధ్యక్షుడిగా తాళ్ల దుర్గారావు, ఉపాధ్యక్షుడిగా కుప్పాల శ్రీనుఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. వారితోపాటు ఒక్కోటి సంఘానికి మరో నలుగురు సభ్యులు ఎంపిక కాబడినట్లు తహసిల్దార్ టి సత్య సాయి బాబా తెలిపారు

# ఎక్సైజ్ కేసులలో 14 పరిష్కారం

ప్రజా భూమి ప్రతినిధి, చింతలపూడి



ఎక్సైజ్ కేసులలో నమోదైనటువంటి వాటిలో 14 కేసులను నేడు పరిష్కరించినట్లు ఎక్సైజ్ సీఐ పి అశోక్ చెప్పారు.డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ ,మంగళగిరి, అమరావతి వారి ఉత్తర్వులు ప్రకారం డ్యూటీ పెయిడ్/ నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం కేసులు మే 16 నుండి నుండి అక్టోబర్ 5 వరకు 2024 వరకు నమోదు కాబడి కోర్టులో పెండింగ్ ఉన్న కేసులలో ముద్దాయలు నుండి అంగీకారము తీసుకొని , ఈ రోజు చింతలపూడి సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ లో చింతలపూడి ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ కు సంబంధించిన (14) కేసులలో మొత్తం 43,580/- రూపాయలు అపరాధ రుసుమును చలానా ద్వారా గవర్న మెంట్ వారికి చెల్లించి , అన్ని కేసులను కాంపౌండ్ చేయబడినవి అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ చెప్పారు.

# ముమ్మరంగా టీడీపీ సభ్యత్వాలు నమోదు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను నమోదు కార్యక్రమాలు మండల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం శ్రీరామగిరి గ్రామంలో మండల నాయకులు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీ కోసం అనేక ఆటుపోట్లను ఎదుర్కొని అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలకు టిడిపి సభ్యత్వం కొండంత భరోసా అని టిడిపి యూనిట్ ఇన్చార్జి మాజీ సొసైటీ అద్యక్షులు ముత్యాల చంద్రశేఖర్ అన్నారు. ప్రజలు కార్యకర్తలు నుండీ అనూహ్య స్పందన వచ్చిందనీ, సభ్యత్వాలు నమోదుకు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కోడిసెల దుర్గారావు, నాళ్ళరవు సత్యనారయణ, పెట్ట వెంకన్నబాబు, గుండేపూడి కృష్ణ, పెట్ట అప్పారావు, బట్టి వెంకటేశ్వర్లు, డివిజన్ పార్టీ కార్యాలయం ఇంచార్జి లు మధు, ప్రసాద్, నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన శోభను సంతరించుకుంటున్న ఏలూరు రైల్వే స్టేషన్

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషితో అమృత్ భారత్ పథకం కింద రూ.21 కోట్లు మంజూరు చేసిన కేంద్రం.**

**- శరవేగంగా జరుగుతున్న ఆధునికీకరణ పనులు.**

**-అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఎంపీపై ప్రశంసల వర్షం కురిపిస్తున్న ఏలూరు పార్లమెంట్ ప్రజలు.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



సుదీర్ఘకాలంగా అభివృద్ధికి నోచని ఏలూరు రైల్వే స్టేషన్ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషితో నూతన శోభను సంతరించుకుంటుంది. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మొదటిసారి ఎంపీగా విజయం సాధించిన మహేష్ కుమార్ అభివృద్ధిపై దృష్టి సారించారు. ఏలూరు జిల్లా ప్రజల విజ్ఞప్తి మేరకు సమస్యల వలయంలో చిక్కుకున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడానికి సంకల్పించారు. కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలను కలిసి రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే శాఖ కేంద్రమంత్రి, రైల్వే శాఖ అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. విన్నపాలకు సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఏలూరు రైల్వేస్టేషన్లో ఆధునికీకరణ పనులు చేపట్టేందుకు అమృత్ భారత్ పథకం కింద రూ.21 కోట్లు మంజూరు చేసింది.

చురుగ్గా సాగుతున్న అభివృద్ధి పనులు:

అమృత్ భారత్ పథకం కింద కేంద్ర మంజూరు చేసిన నిధులతో ఏలూరు రైల్వే స్టేషన్లో అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చురుగ్గా సాగుతున్నాయి. రైల్వేలో సుదీర్ఘకాలంగా సౌకర్యాలు కొరత పెను సవాల్ గా మారిన నేపధ్యంలో ఏలూరు రైల్వే స్టేషన్ ను ఆధునిక రైల్వే స్టేషన్ గా తీర్చిదిద్దాలనే తలంపు కార్యరూపం దాల్చుతోంది. రైల్వే రవాణా వ్యవస్థ ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించే అవకాశం ఉన్నందున ఏలూరు రైల్వే స్టేషన్ ఆధునీకీకరణకు చేసిన కృషి ప్రస్తుతం వేగవంతంగా జరుగుతున్న అభివృద్ధి పనులతో ఫలించినట్లయింది. దేశ రవాణా రంగానికి వెన్నెముకగా ఉన్న రైల్వే ద్వారా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా చేసిన అవిరళ కృషి ఫలితంగా ఏలూరు రైల్వే స్టేషన్ మోడల్ రైల్వే స్టేషన్ గా రూపు దిద్దుకుంటుంది. ఈ రైల్వేస్టేషన్లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు సమకూరుతున్నాయి. ప్రస్తుతం రైల్వేస్టేషన్లో ఆధునికీకరణ పనులు 70% మేర పూర్తయినట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే రైల్వే స్టేషన్లో ఫ్లాట్ ఫారం ఎత్తు పెంచి అభివృద్ధి చేసే పనులు పూర్తయ్యాయి. ప్రయాణికుల నిరీక్షణ భవనం, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం తుది దశకు చేరుకుంది. ఫ్లాట్ ఫారంపై ప్రయాణికులు నిరీక్షించే ప్రాంతాల్లో నీడను కల్పించడానికి వీలుగా రైల్వే స్టేషన్ కు ఇరువైపులా రేకుల షెడ్ల నిర్మాణం పూర్తయింది. రైల్వే స్టేషన్ చివరన ఉన్న ఫ్లాట్ ఫారం అభివృద్ధి పనులు ముమ్మురంగా జరుగుతున్నాయి. ప్రయాణికులకు శుద్ధ జలాలు అందించడం కోసం ఫ్లాట్ ఫారాలపై ప్రత్యేకంగా పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్ ఎదుట అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించనున్నారు. మార్చి నెలాఖరు నాటికి ఆధునీకరణ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో రైల్వే అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ఎంపీగా అడుగుపెట్టిన వెంటనే ఏలూరు రైల్వే స్టేషన్ రూపు రేఖలు మార్చుతున్న ఎంపీ మహేష్ కుమార్ పై ఏలూరు జిల్లా ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏలూరు పార్లమెంటులో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో ఏలూరు 85వ స్థానంలో ఉంది. 'ఏ' కేటగిరి రైల్వే స్టేషన్ లలో ఒకటిగా ఉన్న ఏలూరు రైల్వే స్టేషన్ నిత్యం పదివేల మంది ప్రయాణికులకు సేవలందిస్తుంది. ఎంపీ మహేష్ కుమార్ కృషి ఫలితంగా భవిష్యత్తులో ఏలూరు రైల్వే స్టేషన్ మరింత అభివృద్ధికి నోచుకుంటుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న మహేష్ కుమార్ లాంటి ఎంపీని గతంలో చూడలేదంటున్న పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు.

# జర్నలిస్టులపై దాడులకు నిరసనగా భీమవరంలో ఏపీయూడబ్ల్యూజే ఆందోళన

ప్రజా భూమి భీమవరం



ఇటీవల తెలుగు రాష్ట్రాల్లోజర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్( ఏపీయూడబ్ల్యుసి) ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మీడియాపై దాడులను నిరసిస్తూ భీమవరంలో జిల్లా పోలీసు సూపరెంటెంట్ కార్యాలయంవద్ద నిరసన తెలిపారు.పాత్రికేయులపై ఇటువంటి దాడులు జరగడం ఆందోళన కలిగిస్తుందని రిపోర్టర్లు ,తమ విధి నిర్వహణ నిమిత్తం వెళ్ళినప్పుడు వారిపై దాడిచేసి గాయపర్చడం దారుణమని ఏపీడబ్ల్యూజే ఆందోళన వ్యక్తం చేసింది.కడప జిల్లా వేముల సాక్షి రిపోర్టర్పై అక్కడ కొందరు అక్రమంగా దాడిచేసి గాయపరిచారని,న్యూస్ కవరేజి కోసం వెళ్ళిన హైదరాబాదు టివి-9 రిపోర్టర్పై సినీనటుడు మోహన్ బాబు దారుణంగా దాడిచేసి అతనిని తీవ్రంగా గాయపరిచిన సంఘటన ఖండిస్తూ జిల్లా అదనపు ఎస్పి వి భీమారావు కు వినతిపత్రం సమర్పించారు. ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు వి సాయిబాబా మాట్లాడుతూనీటి సంఘం ఎన్నికల కవరేజికి వెళ్ళిన కడప జిల్లా వేముల సాక్షి రిపోర్టర్పై అక్కడ కొందరు అక్రమంగా దాడిచేసి గాయపరిచారని ,ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు .అలాగే ఇటీవల న్యూస్ కవరేజి కోసం వెళ్ళిన హైదరాబాదు టివి-9 రిపోర్టర్పై సినీనటుడు మోహన్ బాబు దారుణంగా దాడిచేసి అతనిని తీవ్రంగా గాయపరచడం దారుణం అన్నారు. ఈ రెండు సంఘటనలు పత్రికా స్వేచ్ఛకు అవరోదం కల్పించేవిగా వున్నాయ యని,బాధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.భీమవరం ఏరియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కేవీ ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన మీడియా స్వేచ్ఛకు ఇటువంటి సంఘటనలు భంగం కలిగిస్తున్నాయని, ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షుడు బి.రామాంజనేయులు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా దాడికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు టీవీ9 శ్రీనివాస్,ఏబీఎన్ వర్మ, వీ.లింగమూర్తి, కేఎస్ ఆర్ కే గోపాలకృష్ణ ,గొల్ల రవిబాబు, విశాలాంధ్ర చినబాబు , బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు

## బుట్టాయగూడెం మండల తహసిల్దార్ పివి.చలపతిరావు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలో నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా మండల తహసిల్దార్ పివి. చలపతిరావు తెలిపారు. మండలంలో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై తహసిల్దార్ చలపతిరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతో మండలంలో 22 నీటి సంఘాలకు వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో ఎన్నికలను నిర్వహించినట్లు తెలిపారు. 22 నీటి సంఘాలలో 132 టీసీలకు 127 ఏకగ్రీవంగా టిసిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. మరో ఐదు టీసీలకు సభ్యులు నామినేషన్ వేయకపోవడంతో ఎన్నికలు జరగనట్లు చెప్పారు. కాగా కొన్నిచోట్ల కొందరు రైతులు నీటి సంఘాలు ఎన్నికలు నిర్వహణపై సరైన సమాచారం లేదని ఆరోపించడం జరిగింది. రెడ్డి గణపవరం పుంత చెరువు నీటి సంఘం ఎన్నికకు సంబంధించి సరైన ప్రచారం చేయలేదని రెడ్డి గణపవరం కు చెందిన గన్నిన సూర్యచంద్రరావు, గురజాల వెంకటేశ్వరరావు, వెలుతురువారిగూడెంకు చెందిన ధర్మల నాగార్జున ధర్మల కొల్లయ్య, ధర్మల శ్రీనివాసరావు, కట్టం కృష్ణ, మరికొన్ని గ్రామాల వారు ఆరోపించారు. రెడ్డి గణపవరం పుంత చెరువుకు సంబంధించి ఎన్నికల నిర్వహణలో ఎన్నికల అధికారిగా గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ మైనర్ ఇరిగేషన్ డిఈఈ జి. హిమరత్న, పోలింగ్ అధికారులుగా కార్యదర్శి తెల్లం సూరిబాబు, బుట్టాయగూడెం సచివాలయ సంక్షేమ అధికారి ఎం.జగన్, సిహెచ్.వెంకట రత్నం, యు. లలితా రాణి, వీఆర్వో కె.బి.ఆర్. ప్రసాద్ వ్యవహరించారు.

# మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## ఏపీయూ డబ్ల్యూజే జంగారెడ్డిగూడెం డివిజన్ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి, జంగారెడ్డిగూడెం



విధి నిర్వహణలో భాగంగా వార్తలు కవరేజ్ కి వెళ్లిన మీడియా ప్రతినిధులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ముక్త కంఠంతో ఖండించాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ, ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డి.వి.భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శి కె.వెంకట్, జిల్లా కార్యవర్గ సభ్యులు కేవీ రమణారావు, ఎం.గంగరాజు శనివారం తీవ్రంగా ఖండించారు. వైఎస్ఆర్ కడప జిల్లా వేముల వద్ద సాగునీటి సంఘం ఎన్నికలను కవర్ చేయడానికి వెళ్ళిన సాక్షి మీడియా ప్రతినిధులపై అక్కడి రాజకీయ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడి గాయపరచడం బాధాకరమన్నారు. విధుల నిర్వహిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడాన్ని నిరసించారు. ఇది మీడియా స్వేచ్ఛ, భావ ప్రకటనపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి దాడులను ఎవరూ ప్రోత్సహించకూడదని అన్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడ్డ వ్యక్తులపై హత్యాయత్నం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తీసుకోవాలన్నారు. ఇటీవల జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలని కోరారు. అనంతరం జంగారెడ్డిగూడెం డీఎస్పీ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో జర్నలిస్ట్ లు గణేష్, దుర్గారావు, పవన్ మొడియం ప్రసాద్, సత్య, నాగరాజు, కె. శ్రీను, , బాలు, చందు లు పాల్గొన్నారు.

# కమ్యూనిస్ట్ ఉద్యమానికి పుట్టిల్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా.

## జిల్లా 26వ మహాసభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి ఉమామహేశ్వరావు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం





కమ్యూనిస్ట్ ఉద్యమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఉందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి ఉమామహేశ్వరావు కొనియాడారు. బుట్టాయగూడెంలో కామ్రేడ్ ఆర్.సత్యనారాయణరాజు ప్రాంగణంలో సిపిఎం పార్టీ ఏలూరు 26వ జిల్లా మహాసభల ప్రారంభం సూచికగా పార్టీ సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు శనివారం పార్టీ పతకాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం సీతారాం ఏచూరి, ఆర్.సత్యనారాయణరాజు చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ జిల్లా మహాసభల సందర్భంగా సిపిఎం నేతలు తెల్లం రామకృష్ణ, డివన్ విడి. ప్రసాద్, కె.శ్రీనివాస్, ఎం. జీవరత్నం, ఎన్. పద్మాంజలి ల అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈ సభలో ఉమామహేశ్వరావు మాట్లాడుతూ జిల్లాలో స్వాతంత్ర్య ఉద్యమంలో నిబద్దతతో పాల్గొని, ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం కమ్యూనిస్ట్ లకే సాధ్యం అయ్యిందని అన్నారు. ప్రస్తుతం రాజ్యాంగంపై చర్చ జరుగుతుందని 100ఏళ్ల క్రితమే కమ్యూనిస్ట్ లు స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కావాలని ఉద్యమించారని, అనివార్యంగా అప్పటి జాతీయ కాంగ్రెస్ సభలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం తీర్మానం చేసారని గుర్తు చేశారు. జమిలి ఎన్నికలకు వైస్సార్సీపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఆమోదం తెలిపాయని, ఈ ఎన్నికలతో రాష్టాలలో ఉన్న ప్రాంతీయ పార్టీల మనుగడ కోల్పోయే ప్రమాదం పొంచి ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 2047విజన్ అంటూ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి అంటూ శక్తి, సంపద, సమగ్రాభివృద్ధి అంటూ నిత్యం కార్పొరేట్ల జపం చేస్తున్నారని విమర్శలు చేశారు.ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని,నాణ్యమైన విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, ఎన్నికైన నాటి నుండి ప్రజలపై భారాలు మోపడం, మోసగించడం చంద్రబాబుకు పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ మహాసభలలో కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ లింగరాజు, మొడియం నాగమణి, జి రాజు, జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యదర్శులు ,ప్రతినిధులు పాల్గొన్నారు.

# పిడియాట్రిక్ న్యూరాలజి లో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించినడా ఆర్ అన్విత

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ



స్థానిక తల్లి పిల్లల ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన అభినందన సభ లో డా ఆర్ ఎన్ బి చక్రపాణి డా ఆర్ సరస్వతిల ద్వితీయ కుమార్తె డా అన్విత ని డా బొండ సూర్యారావు డా అడ్డాల సత్యనారాయణ లు ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా డా చక్రపాణి మాట్లాడుతూ" డా అన్విత చంటి పిల్లల వైద్య శాస్త్రం లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని, ఎయిమ్స్ (అయిమ్స్) వారు నిర్వహించిన పిడియాట్రిక్ న్యూరాలజి సూపర్ స్పెషాలిటీ పరీక్ష కోసం నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్ష లో మొదటి ర్యాంక్ సాధించినదని ,ఈ కోర్సు లో రెండు సీట్లు మాత్రమే ఉంటాయని అన్నారు.డా అన్విత మాట్లాడుతూ" ఒక ప్రణాళిక ప్రకారం చదవడం మంచి కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయుల వలన ఈ ఘనత సాధించాలని అన్నారు.డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" విద్యార్థులందరూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా పాఠాలను ఇష్టపడి చదివినట్లయితే ఎంత గొప్ప విద్య అయినా వంటపడుతుందని అన్నారు. డా బొండ సూర్యారావు మాట్లాడుతూ"విద్యార్థులు మొబైల్ ఫోన్ మరియు టివి వంటి వ్యాపకాలకి దూరంగా ఉన్నట్లయితే చాలా ఉన్నత స్థాయి కి చేరుకుంటారని అన్నారు ఈ కార్యక్రమం లో డా సరస్వతి డా చిట్ల కిరణ్ డా భాస్కర్ తదితరులు పాల్గొని డా అన్విత కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్.అన్నవరం సాగు నీటి సంఘం అధ్యక్షుడు రామకృష్ణరాజు

### రథసారధులను అభినందించినరామలింగేశ్వరరావు



ప్రజా భూమి తుని

తుని మండలం ఎస్ అన్నవరం కోమటి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా కొచ్చర్లపాటి రామకృష్ణ రాజు ఏక గ్రీవంగా ఎందుకయ్యారు. పార్టీ సీనియర్ నేత పోలిశెట్టి రామలింగేశ్వరరావు కూటమి నాయకులను సమన్వయం చేసి రామకృష్ణ రాజు ఎన్నికను చేశారు. అధ్యక్షుడిగా రామకృష్ణ రాజు ఉపాధ్యక్షుడిగా రొంగలి మల్లు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాగునీటి సంఘం రథసారదులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పోలిశెట్టి రామలింగేశ్వరరావు వంగలపూడి నాగేంద్ర అప్పన్న రమేష్ కంకిపాటి రమణ ఉగ్గిన రాజు ఉగ్గిన శ్రీను వంగలపూడి వాసు కుర్ర కోటేశ్వరరావు సాకా రాము గాలింకల సురేష్ తదితరులు పూల మాలలతో సత్కరించారు

## గొల్లల గుంట దొర చెరువు కమిటీ అధ్యక్షుడిగా ముల్కీ శివకుమార్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా భూమి జగ్గంపేట



గొల్లలగుంట దొరచెరువు కమిటీ అధ్యక్షుడిగా సగరపేటకు చెందిన ముల్కీ శివకుమార్ ఉపాధ్య క్షుడిగా గొల్లల గుంట గ్రామానికి చెందిన రాయుడు వీర వెంకట రమణ సభ్యులుగా తలారి వెంకటరమణ, ధనకొండ వెంకటేష్, గండికోట నాగరాజు, చింతోకుల రాజు,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనం తరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను కలిసి ఎన్నికల వివరాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ లు విజయం సాధించిన వారందరినీ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి మురళి రాజు, పోంద్రు బాలనాగు, చిత్రపు బాబు, సిహెచ్ ఈశ్వరరావు, జి రామస్వామి, నక్క వెంకటేష్ గొల్లగుంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మైనింగ్ మాఫియాకు అడ్డు కట్ట పడేదెప్పుడూ: ఎందుకిలా బరి తెగిస్తున్నారూ

ప్రజా భూమి కోటనందూరు



మైనింగ్.. మైనింగ్..మెనింగ్ మాఫియాను కట్టడి చేయలేరా అంతా అన్నీ ఆయన చెప్పే వరకూ అధికారులు చోద్యం చూస్తున్నారా మైనింగ్ శాఖ నిద్ర మత్తు వీడదా ఇవే ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి. కోటనందూరు మండలంలో మైనింగ్ మాఫియా అడ్డూ అదుపూ లేకుండా గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా సాగిస్తుంది బిళ్ళనందూరులో ఇలా రెండు రోజుల నుంచి సాగుతున్న గ్రావెల్ అక్రమ తవ్వకాలు బట్టబయలయింది.మొత్తమ్మీదఎస్పై టి.రామకృష్ణ,ఆర్.ఐ.గీత,సర్వేయర్ తాతాజీ, వీఆర్వో గ్రావెల్ కొండను పరిశీలించారు.తవ్వకాలుజరిగినట్టు నిర్ధారించారు

## ప్రశాంతంగా సాగు నీటి సంఘాల ఎన్నికలు

### తొండంగి మండలంలో రాజేష్ హవా

ప్రజా భూమి తుని



తొండంగి మండలంలో సీనియర్ నేత యనమల రాజేష్ చక్రం తిప్పారు.సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం దేశం మద్దతుదారులకు పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ప్రభుత్వ విప్ యనమల దివ్య ఆదేశాలకు అనుగుణంగా పట్టాభిషేకం చేసారు.ఆయా గ్రామాల కూటమి శ్రేణులను సమన్వయ పరిచి సాగునీటి అధ్యక్ష పీఠాలను ఏకగ్రీవంచేసారు
మండలంలో చొక్కా అప్పారావు,కొయ్యా కేశవ్ వంటి నేతలు మంత్రాగం నడిపీ అందరినీ ఒకే తాటిపైకి తెచ్చి కొత్త లధసారధుల ఎంపిక ప్రశాంతంగా నిర్వహించడంలో రాజేష్ సఫలీకృతం అయ్యారు.కొత్ర రధసారధులను యనమల రాజేష్ పూలమాలలతో సత్కరించారు

# ప్రశాంత వాతావరణంలో ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకి అధ్యక్ష,ఉపాధ్యక్ష ఎన్నిక..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం







ఏలేశ్వరం మండలంలో సాగు నీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంత వాతావరణం లో జరిగాయి. దీనిలో భాగంగా ఏలేశ్వరం మండల పరిధి లోగల ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకి ఇరువురు అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆరు డైరెక్టర్ల స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ చేపట్టగా వారి లో ఆరుగురు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి కుడిపూడి వెంకటేశ్వర్లు తెలిపారు.

ఆరు స్థానాల కు పోటీ లేకపోవడంతో యునానిమస్ గా ఆరు స్థానంలో అభ్యర్థులను ఏకగ్రీవం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కుదుపూడి తెలిపారు . అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలో ఏలేరు ప్రాజెక్ట్ కి అధ్యక్షునిగా సామంతుల కృష్ణ కిషోర్, ఉపాధ్యక్షులుగా చిలకమర్తి మునీశ్వరరావు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు, డైరెక్టర్లుగా ఘట్టం సీతారాం,వాగు సత్య వెంకట్ కామేశ్వరరావు, బుద్ధ సూర్య ప్రకాష్ బాబు,గంగిరెడ్ల జగదీశ్వరరావు. ఎన్నికయ్యారు. ఎన్నికైన అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లకు యువ నాయకులు బొదిరెడ్డి గోపీ,మూది నారాయణ స్వామి పూలమాలలు వేసి శు భాకాంక్షలుతెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఈ సాగినీటి సంఘాల ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సాగునీటి సంఘాల డైరెక్టర్లు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి కుదుపూడి వెంకటేశ్వరులు,నగర వి ఆర్ ఓ కిషోర్, ,తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు పురుగు మందుల దుకాణాలపై విజిలెన్స్ అధికారుల తనిఖీలు

### -1లక్షా 58 వేల రూపాయల సరుకు సీజ్

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు మండల పరిధి దుర్గాడ గ్రామంలో శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్,తూనికలు కొలతలు శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి రెండు షాపులపై కేసులు నమోదు చేశారు. అధికారులు తెలిపిన వివరాలు పరిశీలిస్తే...ఎరువులు, పురుగు మందుల అమ్మకాల్లో తేడాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులపై దుర్గాడ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్, గంగా ట్రేడర్స్ దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు జరిపారు.ఈ తనిఖీల్లో వెంకటేశ్వర ఏజెన్సీ కి సంబంధించి నాలుగు రోజుల నుండి జరిపిన ఎరువులు అమ్మకాల్లో స్టాక్ నిల్వలు, రికార్డులకు ఉన్న వ్యత్యాసాన్ని అధికారులు గుర్తించారు.గ్రౌండ్ బ్యాలెన్స్ కు రికార్డులకు పొంతన లేకపోవడంతో షాపులో గల 4.4 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసి డీలర్ పై కేసు నమోదు చేశారు.సీజ్ చేసిన ఎరువుల విలువ లక్షా 41 వేల 50 రూపాయలు ఉంటాయని తెలిపారు.
అలాగే గ్రామంలో గల గంగా ట్రేడర్స్ దుకాణాన్ని తనిఖీ చేసిన అధికారులు స్టాకుకు రికార్డులకు వ్యత్యాసాన్ని గుర్తించి వివిధ రకాలకు సంబంధించిన 9 లీటర్లు పురుగు మందులను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. సీజ్ చేసిన పురుగు మందులు విలువ 17 వేల 284 రూపాయలు ఉంటాయని అధికారులు తెలిపారు.విజిలెన్స్ సీఐ టి.ఎన్.న్వి రాజు,తూనికలు కొలతల ఇన్స్పెక్టర్ పి.సరోజినీ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించినారు. ఈ దాడుల్లో మండల వ్యవసాయ అధికారి కె.వి.వి సత్యనారాయణ, వ్యవసాయ,విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజపూడి వెంకటేశ్వర చెరువు కమిటీ అధ్యక్షుడిగా నంగన నారాయణరావు ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాభూమి జగ్గంపేట



రాజపూడి, వెంకటేశ్వర చెరువు కమిటీ అధ్యక్షుడిగా రాజపూడి గ్రామానికి నంగన నారాయణరావు ఉపాధ్యక్షుడిగా కృష్ణాపురం గ్రామానికి చెందిన ముమ్మన నాగేశ్వరరావు సభ్యులుగా రేఖ రాంబాబు, కనకాల రామకృష్ణ, రేఖ చిన్న అప్పలస్వామి, సేనాపతి అప్పారావుఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను కలిసి ఎన్నికల వివరాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ లు విజయం సాధించిన వారందరినీ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బు సాల విష్ణుమూర్తి, ఉప్పలపాటి బుల్లబులు, వెలిశెట్టి శ్రీను, నంగన శ్రీను, భూసాల భద్రరావు, బత్తుల వెంకన్న, రేఖ వేణు, బత్తుల గణేష్, ముమ్మన కూడా దుర్గ, మంచాల హేమాద్రి, చనుపోయిన లోవ రాజు, గద్దె కృష్ణ, గనిశెట్టి సన్యాసిరావు, బాలెం బాబురావు పాల్గొన్నారు.

# రైతుల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చండీ కొత్త రధసారధులకు యనమల గీతోపదేశం

ప్రజాభూమి తుని



తుని నియోజవర్గం పరిధిలో సాగునీటి ఎన్నికలుప్రశాంతంగా ముగిసాయి.కూటమి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సాగునీటి సంఘాలకు ఎన్నికయిన రధసారధులు తేటగుంట క్యాంప్ కార్యాలయానికి క్యూ కట్టారు. నీటి సంఘాల పాలకవర్గాలు తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు,శాసన మండలిలో సభాపక్షనేత యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిశారు.కొత్త రధసారధులను అబినందించిన యనమల ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పాలక వర్గాలు పని చేయాలని రైతుల అవసరాలను గుర్తించి తదనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలని కోరారు.అవినీతికి చోటివ్వకుండా పారదర్శకంగా సేవలు అందించాలని కోరారు

## తాటిపర్తిలో నిలిచిపోయిన నీటి సంఘం ఎన్నిక

ప్రజాభూమి,గొల్లప్రోలు



గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో టిడిపి నాయకులకు వైసీపీ నాయకులకు మధ్య విభేదాలు ఏర్పడి ఘర్షణ వాతావరణం నెలకొనడంతో నీటి సంఘం ఎన్నికను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. తాటిపర్తి గ్రామంలోని కోదండ రాముని చెరువు నీటి సంఘానికి సంబంధించి 6 డైరెక్టర్ పదవులు ఉండగా వీరిలో ఒకరిని చైర్మన్ గా ఎన్నుకోవలసి ఉంది. ఈ నీటి సంఘాన్ని పొత్తులో భాగంగా టిడిపి తమ అభ్యర్థులను పోటీకి నిలిపింది. వైసీపీ తరపున కూడా అభ్యర్థులు పోటీకి నిలిచారు. శనివారం ఉదయం ఎన్నికల సందర్భంగా అధికారులు ఏకపక్షంగా టిడిపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వైసీపీ నాయకులు ఆరోపించడంతో టీడీపీ వైసీపీ మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. పరిస్థితులు అదుపుతప్పే ప్రమాదం ఉండడంతో ఎన్నికను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు.

## జగ్గంపేట ఏలేరు కాల్వ కమిటీ అధ్యక్షుడిగా గట్టిం జయబాబు ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట ఏలేరు కాలువ కమిటీ అధ్యక్షుడిగా రామవరం గ్రామానికి చెందిన గట్టిం జయ బాబు, ఉపాధ్యక్షుడిగా జగ్గంపేట గ్రామానికి చెందిన వాన శెట్టి ఎరకయ్య, సభ్యులుగా మండపాక పాపారావు, తాండ్రోతు లక్ష్మణరావు, వై బోగుల తమ్మయ్య, శాఖ సుబ్బారావు, కురుమళ్ళ విజయలక్ష్మి, నీలం వీరబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను రాష్ట్ర టిడిపి కార్యదర్శి, ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వర ఆధ్వర్యంలో కలిసి ఎన్నికల వివరాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ విజయం సాధించిన వారందరినీ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్లి సాల, రాజపూడి, తిరుమలయపాలెం పుష్కర కాల్వ కమిటీ అధ్యక్షుడిగా మిరియాల సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజా భూమి జగ్గంపేట

మల్లి సాల, రాజపూడి, తిరుమలాయపాలెం పుష్కర కాలువ కమిటీ అధ్యక్షుడిగా మల్లి సాల గ్రామానికి చెందిన మిరియాల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా రాజపూడి గ్రామానికి చెందిన అడ్ల పోయిన చంటి సభ్యులుగా దంగెళ్ళ పెద్ద అప్పన్న, దశరథ రాంబాబు, చింతల పురుషోత్తం రావు, పెరుమాళ్ళ సూర్యప్రకాష్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కలిసి ఎన్నికల వివరాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ విజయం సాధించిన వారందరినీ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు, సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్న లక్ష్మణరావు, ఎంపీటీసీ కానవరెడ్డి రామకృష్ణ, తొట్టిపూడి నాగేశ్వరరావు, గే డ్డం అన్నవరం, పోట్రు కృష్ణ, సియాదుల పెద్దకాపు, ఉప్పలపాటి బుల్లబ్బు, మల్లి సాల, రాజపూడి, తిరుమలాయపాలెం నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి వన్నెపూడిలో దత్త జయంతి ఉత్సవాలు

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు మండలం వన్నెపూడి గ్రామంలో ఆదివారం నుండి దత్త జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ దత్త జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం దత్త స్వాములచే విశ్వక్సేన పూజలు,ఆరాధన,అభిషేకాలు, లక్ష తులసి పూజ, హెూమం,పూర్ణాహుతి నిర్వహిస్తు న్నామని,సాయంత్రం దీపాలంకరణ సేవ చేయనున్నట్లు వివరించారు.16న ప్రత్యేక పూజలు,పంచామృతాభిషేకాలు 17వ తేదీన స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సందర్భంగా విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# ప్రతీ రక్తదాత ఒక రియల్ హీరోనే

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ నెంబర్ తొగరు మూర్తి.




ప్రజాభూమి, రామచంద్రపురం.

ఆపదలో ఉన్న క్షతగాత్రులకు రక్తదానం చేసిన ప్రతి వ్యక్తి రియల్ హీరోయేనని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ తొగర మూర్తి అన్నారు. ఈ మేరకు శనివారం రామ చంద్రపురంలో గల రాజా రత్న కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలోమూర్తి ఆధ్వర్యంలో రాజరత్నం బ్లడ్ సెంటర్ , హెచ్డిఎఫ్సి బ్యాంకు ఉద్యోగుల సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజారత్న ఫార్మా మెడికల్ స్టూడెంట్స్,ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థులు 55 మంది రక్తదానం చేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మూర్తి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతీ రోజూ ఆపదసమయంలో రక్తం దొరకక 12,వేల మంది చనిపోతున్నారని అన్నారు .సంవత్సరంలో దాదాపు 20 లక్షల మంది చనిపోతున్నారని చేప్పారు. 135 కోట్లు జనాభా ఉన్న భారతదేశంలో ఇంతలా చనిపోవడానికి కారణం బ్లడ్ డొనేట్ చేయడానికి చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడమే కారణమన్నారు. యువకులారా మీహీరో ఒక సినిమా యాక్టర్ కావచ్చు లేదా మీ ఫాదర్ మదర్ టీచర్ లేదా మీ ఫ్రెండ్ మీరు వేరొకరికి హీరో కావాలంటే ఒక్కసారి రక్తదానం చేయండి మీరు మీరు మూడు కుటుంబాలకు నిజమైన దేవుడు హీరో అవుతారు. నేను 91సార్లు రక్తదానం చేశాను విద్యార్థిని విద్యార్థులారా మానవతావాదులారా ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని మూర్తి పిలుపునిచ్చారు. ఒక్కసారి రక్తదానం చేస్తే అది ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని రక్తదానం చేయడానికి 18 నుండి 60 సంవత్సరములు వయసుగల ఆరోగ్యవంతమైన వారు సరిపోతారని తెలిపారు. రక్తదానం చేస్తే మన బాడీలో ఎక్కువగా ఉన్న ఐరన్ మొత్తం పోతుంది. మన శరీర బరువు నియంత్రణలో ఉండి క్యాన్సర్,గుండె పోట్లు వంటి అనేక వ్యాధులు వచ్చే అవకాశం చాలా తక్కువ అని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, కాకినాడ శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,రాజారత్నం ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ కె. రామారావు,ఏ.వో రవీందర్, హెచ్ డి ఎఫ్ బ్యాంక్ మేనేజర్ జి.శ్రీనివాస్, విజయ్ కుమార్ అనిల్ కుమార్ ఉలిశెట్టి బాబి,సూర్య ప్రకాష్ గునిశెట్టి రోహిణి కుమార్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

**డిసెంబర్ 16 వ తేదీ సోమవారం యధాతధంగా కలెక్టరేట్ లో పి జి ఆర్ ఎస్**

# నేడు డిసెంబర్ 15 ఆదివారం కలక్టరేట్ లో పొట్టి శ్రీరాములు వర్ధంతి

## కలెక్టర్ పి ప్రశాంతి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమం డిసెంబర్ 16 వ తేదీ సోమవారం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు సోమవారం ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని అన్నారు. భూ సంబంధ సమస్యలు పరిష్కారం కోసం గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులలో అర్జీలను స్వీకరించడం, అర్హత కలిగిన వాటినీ 33 రోజుల్లో పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవిన్యూ సదస్సు నిర్వహించిన అర్జీలను పి జి ఆర్ ఎస్ పోర్టల్ లో అప్లోడ్ చెయ్యాలని అధికారులను ఆదేశించి నట్లు తెలిపారు. కలక్టరేట్ లో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని డిసెంబర్ 15 ఆదివారం నివాళులు అర్పించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు మేరకు కలక్టరేట్ లో జిల్లా యంత్రాంగం తరపున ఉదయం 10 గంటలకి నివాళులు అర్పించనున్నట్లు కలక్టర్ తెలియ చేశారు.

# నీటి సంఘాల ఏకగ్రీవంతో కూటమి ప్రతిష్ట మరింత పెరిగింది

## సీనియర్ టిడిపి నేత చుండ్రు వీర్రాజు చౌదరి.

## నియోజకవర్గంలో కూటమి ఐక్యతకు నిదర్శనం.

ప్రజాభూమి ,రామచంద్రపురం.

కాజులూరు మండలంలో 8 నీటి సంఘాలు ఏకగ్రీవం కావడంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ట మరింత పెరిగిందని సీనియర్ టిడిపి నేత , స్టేట్ నారా లోకేష్ యువజన ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చుండ్రు వీర్రాజు చౌదరి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం శెలపాక నీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన తాడి మాచారెడ్డి, సంఘ డైరెక్టర్లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 8 నీటి సంఘాలు ఏకగ్రీవం అవడం హర్షించతగ్గ విషయమని, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ఉన్నారనేదానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. ఏకగ్రీవం కావడంతో రైతులకు ప్రభుత్వం ద్వారా అత్యధిక నిధులు రావడం వాటితో అభివృద్ధి పనులు చేసుకునేందుకు వీలుగా ఈ ఏకగ్రీవాలు అవ్వడం శుభపరిణామం అన్నారు. వైసిపి హయాంలో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రస్తుతం రైతులు పండించిన ధాన్యానికి 48 గంటల్లోనే ధాన్యం సొమ్ములు వేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు. ఇది రైతు ప్రభుత్వం అని రైతులు మేలుకోరి నీటి సంఘాలు ఎన్నికలు జరపడం జరిగిందన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాస్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, బిజెపి ఐక్యతతో కూటమి శ్రేణులను ఎటువంటి విభేదాలు లేకుండా ముందుకు వెళ్తున్నారని కాజులూరు మండలంలో అన్ని నీటి సంఘాలు ఏకగ్రీవానికి కూటమికి చెందిన నేతలు చేసిన ప్రయత్నాలు విజయవంతం కావడంతో చౌదరి ఆనందం వ్యక్తం చేశారు. నీటి సంఘాల అధ్యక్షులుగా మాచారెడ్డిని ఎన్నుకోనున్నట్లు వీర్రాజు చౌదరి ఈసంధర్బంగా పేర్కొన్నారు. శెలపాక నీటోసంఘానికి నూతనంగా ఎన్నికైన తాడి మాచారెడ్డి మాట్లాడుతూ తనని అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డైరెక్టర్లకు రైతులకు కూటమి నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రైతాంగం తనపై పెట్టిన బాధ్యతను కూటమి నేతల సహకారంతో సమర్ధవంతంగా అమలు చేయడాని కృషి చేస్తానని మాచారెడ్డి ఈసంధర్భంగా పేర్కొన్నారు. అలాగే నీటి సంఘాల ఏకగ్రీవానికి కృషిచేసిన రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ ,జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ,బిజెపి నాయకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు చేశారు.



# కరెంట్ ఆదా చేద్దాం.. భావితరాలకు భరోసానిద్దాం

**14 డిసెంబర్ నుండి 20 వరకు జరగనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ రూపొందించిన జాతీయ ఇంధన వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్**

**జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను ప్రారంభించిన.. పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్,జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

విద్యుత్ విలువైందని.. దానిని వృధా కాకుండా కాపాడుకుందామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం స్థానిక వై జంక్షన్ లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20 వ తేది వరకు జరగనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాన్ని జెండా ఊపి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ రూపొందించిన జాతీయ ఇంధన వారోత్సవాల పోస్టర్ ను మంత్రి దుర్గేష్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం విద్యుత్ వృధా చేస్తే భవిష్యత్ తరాలకు అంధకారాన్ని మిగిల్చిన వారమవుతామని ఇంధన ప్రాముఖ్యతను, ఆదా చేయవలసిన విధానాలను మంత్రి దుర్గేష్ వివరించారు.

ప్రతి ఒక్కరికి ఇంధనం పొదుపు పై అవగాహన తప్పనిసరి అని తెలిపారు. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి బల్బులను వాడదామని తద్వారా 60 శాతం కు పైగా విద్యుత్ ఆదా చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఇంధన పొదుపు మీద ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిన్నటి రోజున కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో విజన్ ఏ 2047 కార్యచరణ అమలులో భాగంగా పది సూత్రాల అంశాలను చక్కగా అర్థమయ్యే విధంగా విశిదీకరించడం జరిగిందన్నారు. అందులో ఇంధనం పొదుపు కూడా ఒక భాగముగా ఉంద న్నారు. భవిష్యత్తు అభివృద్ధిలో విద్యుత్ చాలా అవసరమని దానిని పొదుపు చేయడం ద్వారా అధిగమించవచ్చున్నారు. ఒక యూనిట్ విద్యుత్తును ఆదా చేయటం వల్ల రెండు యూనిట్లు ఉత్పత్తి భారం తగ్గుతుందన్నారు. అదేవిధంగా విద్యుత్ సంబంధిత బల్బులు ఇతర పరికరాలు కొనుగోలు సమయంలో తక్కువ విద్యుత్తును వినియోగించేలా చేస్తే విద్యుత్ ఆదా పెరుగుతుందన్నారు. వ్యవసాయ, గృహ అవసరాలకు సంబంధించి సోలార్ విధానాన్ని వినియోగం లోకి తెచ్చే విధంగా ప్రమోట్ చేస్తున్నామని తద్వారా విద్యుత్ ఆదా అవుతుందన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ మాట్లాడుతూ భావితరాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపును ఆదా చేసి పునాదులు వేద్దాం అన్నారు. సాంప్రదాయ బల్బులు స్థానం లో ఎల్ఈడి బల్బులు వాడి నేటి సత్ సంకల్పం రేపటి వెలుగు లకు సహకారం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ, ఏపీ ఈపిఎంఇ ..ఎస్ఈ కే. తిలక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎన్. సామ్యూల్, వై. డేవిడ్, వై. నారాయణ అప్పారావు, డి.శ్రీధర్ వర్మ, విద్యుత్ శాఖ ఇంజనీర్లు ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి రాజీ మార్గం రాజ మార్గం

**జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా రాజీ మార్గంలో అవార్డుల జారీ**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కోర్టుల పరిధిలో 57 బెంచ్ లు నిర్వహణ**

**ఈ ఏడాది ఇప్పటి వరకు 7,352 కేసులలో రూ.100 కోట్ల 7 లక్షల మేర అవార్డ్ ల జారీ**

**జిల్లా ప్రధాన జిల్లా జడ్జి గంధం సునీత**




ప్రజా ప్రతినిధి రాజమహేంద్రవరం

ఇన్సూరెన్స్, సివిల్ తగాదాలు, మోటారు వాహన ప్రమాదాల, రాజీ పడతగ్గ క్రిమినల్ కేసుల పరిష్కారం లో రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి చొరవ చూపేందుకు ముందస్తుగా సమావేశాలు నిర్వహించి, రాజీ మార్గం రాజ మార్గం గా అవగాహన కల్పించడం జరిగిందనీ, ఆమేరకు అవార్డ్ ఉత్తర్వులు జారీ నేపథ్యంలో సహకారం అందించిన ఇన్సూరెన్స్ కంపెనీలు, న్యాయవాదులు, ఇతర శాఖల అధికారులు, తదితరుల భాగస్వామ్య పార్టీలు అభినందనీయులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జడ్జి గంధం సునీత అన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో ఈ ఏడాది 4 వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించి పలు కేసులు పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డి ఎల్ ఎస్ ఎ అధ్యక్షురాలు జడ్జి గంధం సునీత మాట్లాడుతూ,సుప్రీం కోర్టు వారి ఆదేశాలకు అనుగుణంగా వారి సూచనలు మేరకు రాజీ మార్గం ద్వారా కక్షి దారులకు సత్వర న్యాయం చేయాలనే లక్ష్యంతో పూర్వపు తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని నాలుగు రెవెన్యూ జిల్లాల పరిధిలో ఉన్న కోర్టుల యందు బెంచీలు ఏర్పాటు చేసి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతోందని అన్నారు. సుప్రీం కోర్టు వారి ఉత్తర్వులు, గౌరవ హై కోర్టు వారి ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతోందని ,ఆ క్రమంలో 2024 వ సంవత్సరం లో 4 వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతోందని అన్నారు. మోటార్ ప్రమాదాల కారణంగా పరిహారం చెల్లింపులో ఆలస్యం నివారణ చేసే విధానం లో లోక్ అదాలత్ నిర్వహించి కక్షి దారులకు సత్వర న్యాయం కోసం నిర్వహించడం, తద్వారా ఇరు పార్టీలకు డబ్బు వృథా కాకుండా చూడడం, సమయ వృధాను నివారించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తద్వారా ఇటువంటి లోక్ అదాలత్ లు ఇరు పక్షాలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఆమేరకు ముందుగా ఇరు పార్టీలతో సమావేశం నిర్వహించి రాజీ చేయడం ద్వారా ఈరోజు ఆమేరకు అవార్డు జారీ చేశామన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో సివిల్ కేసుల పరిష్కారం లో మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు. కొన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు మోడల్ చెక్కు పంపిణీ చేస్తామని ముందుకు రావడం అభినందనీయం అన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణం రాజీ చెయ్యడం వల్ల ఉభయులకు సత్వర న్యాయం జరుగుతుందని, ఇందు వల్ల ఇన్సూరెన్స్ కంపెనీ లకు కూడా ఎంతో మేలు జరిగే అంశం అని గంధం సునీత పేర్కొన్నారు. ప్రజల్లో, కక్షి దారుల్లో లోక్ అదాలత్ లపై మరింతగా అవగాహన పెంచి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం లో సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. జాతీయ లోక్ అదాలత్, ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం ద్వారా కేసుల పరిష్కారం ద్వారా కక్షి దారులకు సత్వర న్యాయం జరిగేలా న్యాయ మూర్తులు, కోర్టులు పనిచేస్తాయని డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కే. ప్రకాష్ బాబు పేర్కొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో ఒకటవ అదనపు జడ్జి ఆర్. శివకుమార్, డిఎల్ఎస్ఎ కార్యదర్శి కె ప్రకాష్ బాబు, రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వీరేంద్ర నాథ్, న్యాయ మూర్తులు , ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, కక్షిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన కూటమి నేతల ప్రయత్నం!

**కాజులూరులో 8 నీటి సంఘాల అధ్యక్షులు ఏకగ్రీవం.**

**సింగిల్ నామినేషన్ దాఖలుతో 96 మంది డైరెక్టర్లు ఏకగ్రీవం.**

**ప్రశాంతంగా ముగిసిన నీటి సంఘాల ఎన్నికలు.**







ప్రజాభూమి ,రామచంద్రపురం.

నీటి వినియోగదారుల సంఘాలు ఎన్నికల్లో కూటమి నేతలు ఏకగ్రీవానికి చేసిన ప్రయత్నాలు కాజులూరు మండలంలో ఫలించి విజయవంతమై ప్రశాంతంగా ముగిసాయి. మండల పరిధిలో 8 సంఘాలకు సంబంధించి 96 మంది డైరెక్టర్లకు గాను ఒక్కొక్క డైరెక్టర్ పదవికి ఒక నామినేషన్ దాఖలు కావడంతో ఆయా డైరెక్టర్ పదవులు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మండల పరిధిలో 18 వేల 664 మంది ఓటర్లకు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం లేకుండానే 8 నీటి సంఘాలకు అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఇది ఇలా ఉండగా శెలపాక నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా మొగలిపాలెం కు చెందిన తాడి మాచారెడ్డి, ఉపాధ్యక్షులుగా గరగా అర్జునరావు, గొల్లపాలెం నీటి సంఘం అధ్యక్షులుగా బంధనపూడి గ్రామానికి చెందిన సలాది శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వనుం నారాయణరావు, తిరుమల నీటి సంఘం అధ్యక్షులుగా వేపకాయల నారాయణరావు, ఉపాధ్యక్షులుగా పెద్దిరెడ్డి పట్టాభిరామయ్య, దుగ్గుదుర్రు నీటి సంఘం అధ్యక్షులుగా లకాని కృష్ణ చైతన్య, ఉపాధ్యక్షులుగా మేడిచెట్టి వెంకటరమణ, మంజేరు నీటి సంఘం అధ్యక్షులుగా గీసాల వీర వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కదలి ఏడుకొండలు, కాజులూరు నీటి సంఘం అధ్యక్షులుగా యాళ్ల సత్య నారాయణ, ఉపాధ్యక్షులుగా చౌదాళ్ళ వెంకటరమణమూర్తి, కోలంక నీటి సంఘం అధ్యక్షులుగా దాట్ల విజయ గోపాల రాజు, ఉపాధ్యక్షులుగా మారెళ్ళ గంగారావు, పల్లిపాలెం నీటి సంఘం అధ్యక్షులుగా రాయుడు వెంకటరమణ,( కొండ)ఉపాధ్యక్షులుగా చింతపల్లి రామచెల్లారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని ఆయాచోట్ల పోలింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరించి అధికారిక పత్రాలు అందజేశారు. దీంతో ఆయాచోట్ల కూటమి శ్రేణులు అభిమానులు ఎన్నికైన అధ్యక్ష , ఉపాధ్యక్షులు తోపాటు డైరెక్టర్లను అభినందించి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. అలాగే కూటమి నేతలు ఏకగ్రీవానికి చేసిన ప్రయత్నాలు ఫలించడంతో ఆయాచోట్ల సంబరాలు జరుపుకున్నారు.







# తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఎన్టీఆర్!

**రామచంద్రపురంలో ఘనంగా ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకలు.**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.**



ప్రజాభూమి,రామచంద్రపురం.

దేశంలో తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన స్వర్గీయ నందమూరి తారక రామారావు భావితరాలకు ఆదర్శనీయుడని, ఆయనను స్మరించుకోవడం ఆనందకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. చలన చిత్ర నటుడిగా జీవితాన్ని ప్రారంభించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఎన్టీఆర్ వజ్రోత్సవాలు( డైమండ్ జూబ్లీ ) వేడుకలు రామచంద్రపురంలో శనివారం మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదవారే నా దేవుళ్ళు.. సమాజమే నాదేవాలయం అంటూ కాషాయ వస్త్రాలు ధరించి ప్రజా క్షేమ%శీ% కోసం దీక్ష పూనారని గుర్తు చేశారు. తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా.. అంటూ 1982 లో తెలుగుదేశం పార్టీ స్థాపించి రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించారన్నారు. రాజకీయాలకు వన్నె తెచ్చి తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని భారత దేశానికి చాటి చెప్పారన్నారు. నటసార్వభౌమ్య బిరుదుతో సుమారు 330 పైగా సినిమాల్లో, బహు భాషల్లో నటించి మెప్పించారని మంత్రి సుభాష్ కొనియాడారు. కూటమి సీనియర్ నాయకులు, మంత్రి సుభాస్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో పార్టీ పెట్టిన అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికై రికార్డు సృష్టించారని అన్నారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకు కిలో 2 రూపాయలకే బియ్యం ప్రవేశపెట్టి, స్త్రీలకు ఆస్తిలో సమానహక్కు కోసం చట్టం చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గొప్ప నటుడను, రాజకీయ వేత్తను స్మరించుకోవడం చాలా ఆనందకరమని, ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటికీ అదే విలువలతో పేదల పక్షాన పనిచేస్తుందని వాసంశెట్టి సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నేతలు మేడిశెట్టి శేషారావు, గుబ్బల యేసు రాజు, మేడిశెట్టి రవికుమార్ ,పలువురు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన సాగునీటి ఎన్నికలు -ఆరు కూ ఆరు టీడీపీ ఏకగ్రీవం

ప్రజాభూమి,వేముల



మండలంలో శనివారం ఆరు సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. శుక్రవారం నీటి పన్ను కట్టే విషయంలో టిడిపి వైసిపి ఘర్షణతో స్వల్ప వివాదం జరిగినప్పటికీ శనివారం ఎటువంటి వివాదాలు తావులేకుండా సీఐ ఉలసయ్య, ఎస్సై ప్రవీణ్ కుమార్ గట్టి బందోవస్తు ఏర్పాటు చేయడంతో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. మండలంలో మూడు మైనర్ చెరువులకు,పీబీసీ కాలువకు సంబంధించి మూడు మేజర్ డిస్ట్రిబ్యూటరీలకు ఎన్నికలు జరగ్గా ఆరు కూ ఆరు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఏకగ్రీవంతో కైవసం చేసుకున్నాయి. మైనర్ చెరువులైన నాయుని చెరువు కూ చైర్మన్ గా కూనపూరి రాములు,వైస్ చైర్మన్ గా వెన్నపూస నాగేశ్వరమ్మ,వేల్పుల చెరువుకు రాగి పిండి శ్రీనివాసులు రెడ్డి, వైస్ చైర్మన్ లక్కిరెడ్డి అమర్నాథ్ రెడ్డి,పెండ్లూరు చెరువు కూ పేరం సాంబశివారెడ్డి,వైస్ చైర్మన్ గా ఆసం ఎల్లారెడ్డి ఎన్నిక కాగా,పీబిసి కాలవ కు సంబంధించిన కొత్తపల్లి డిస్ట్రిబ్యూటరీకి చైర్మన్ గా పీబివి రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ నాగేళ్ల ఆంజనేయ రెడ్డి, గొల్లల గూడూరు డిస్ట్రిబ్యూటరీ కి చైర్మన్ గా అన్నారెడ్డి మల్లికార్జునరెడ్డి,వైస్ చైర్మన్ యర్రం రెడ్డి రామచంద్రారెడ్డి,నల్లచెరువు పల్లి డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గా అన్నా రెడ్డి వెంకటలక్ష్మి రెడ్డి, వైస్ చైర్మన్ గా కాకర్ల మనోహర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి ఎన్నికలు కావడంతో టిడిపి శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏకగ్రీవలతో సత్తా చాటారు. అంతకుముందు మండల కేంద్రంలోని వేముల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరుగుతున్న ఎన్నికలను తహసీల్దార్ ఇందిరా రాణి, ఇరిగేషన్ అధికారులు వెంకటేశ్వరరావు,రిషికేశవరెడ్డిలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రెండవ రోజు హౌస్ అరెస్ట్

ప్రజాభూమి, పులివెందుల



కడప జిల్లాలో నీటి సంఘాలకు సంబంధించిన ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆయన నివాసము నుండి బయటికి వెళ్లకుండా పోలీసులు శనివారం హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బయటికి వెళ్తే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వస్తుందని భావించిన పోలీసు లు అవినాష్ రెడ్డిని బయటకు వెళ్లకుండా ఆయన నివాసం వద్దగట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయన నివాసం నుండి జగన్ క్యాంపు కార్యాల యం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ నీటి సంఘ ఎన్నికలు వైకాపా బాయ్ కట్ చేస్తే హౌస్ అరెస్టు చేయడం ఏమిటని పోలీసులు ప్రశ్నించారు. ఇది ఉన్నత అధికారుల ఆదేశం అని చెప్పడంతో చరవాణిలో ఎస్పీతో మాట్లాడి అక్కడినుండి కడపకు వెళ్లారు.

## చింత కుంట చెరువు నీటి యజమాన సంఘ అధ్యక్షులు ఏకగ్రీవం

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని చింతకుంట చెరువు నీటి యజమాన్య సంఘ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ముకుంద రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్న దుద్యాల, చింతకుంట చెరువుల నీటి వినియోగ సంఘ అధ్యక్షుల ఎన్నికలు శనివారం జరిగాయి. వీటిలో చింతకుంట చెరువుకు సంబంధించిన ఎన్నికల అధ్యక్షత ఏకగ్రీవంగా జరిగింది. అయితే చిన్నదుద్యాల చెరువు సంబంధించిన ఎన్నికల సమాచారం తెలియాల్సి ఉంది.ఎన్నికల అధికారి సమాచారం మేరకుచింతకుంట చెరువు కు సంబంధించి నీటి వినియోగ దారుల సంఘం 6 ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి అలవలపాటి ముకుందారెడ్డి, సహాయ ఎన్నికల అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ గ్రామంలో నీటి ఆయకట్టు దారు రైతులు అందరూ సమైక్యంగా,ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు అధ్యక్ష,ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా ఎల్లిపాలెం సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సానే గురయ్య అలాగే టి.సి.సభ్యులుగా పి.పెద్ద నర్సింహులు,కె.వేంకటేశ్వర్లు, జి.ఆది నారాయణరెడ్డి, సేగారి బాబు లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ముకుంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది, గ్రామ నౌకర్లు పాల్గొన్నారు.

## యు సి ఐ ఎల్ పారిశ్రామిక భద్రతపై సాంకేతిక సదస్సు

ప్రజాభూమి,పులివెందుల(వేముల)


యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.యు సి ఐ ఎల్, తుమ్మలపల్లె, 70వ డి ఎ ఇ ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్ కింద కార్మికులలో భద్రతా అవగాహనను పెంపొందించే లక్ష్యంతో పారిశ్రామిక భద్రతపై సాంకేతిక అతిథి ఉపన్యాసా న్ని నిర్వహించింది. శ్రీ సుమన్ సర్కార్, డి జి ఎం మిల్లు.హెచ్ ఓ డి మరియు డి జి ఎం గనులు.హెచ్ ఓ డి శ్రీ కిషోర్ భగత్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా, టి ఓ పి ఎస్ ఎ ఇ నుండి ఆసియా హెచ్ ఎస్ ఈ బిజినెస్ పార్టనర్ శ్రీ టి. సందీప్, మైనింగ్ మరియు ఖనిజ ధాతువు ప్రాసెసింగ్ పరిశ్రమలలో భద్రతా సంస్కృతి మరియు సురక్షిత పని పద్ధతుల యొక్క ప్రాముఖ్యతపై అంతర్దృష్టితో కూడిన ఉపన్యాసాన్ని అందించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు విలువైన పాఠాలను అందించి పారిశ్రామిక ప్రమాదాలకు సంబంధించిన కీలక కేస్ స్టడీలను ఆయన హైలైట్ చేశారు. కార్యక్రమానికి విపిన్ కుమార్ శర్మ, ఎన్.వి.రాజేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా, అమ్జద్ అలీ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సందీప్‌కు శ్రీ సోంజోయ్ ఛటర్జీ మరియు శ్రీ జె.డి. కన్నన్‌లు జ్ఞాపికలు మరియు పుష్పగుచ్ఛాన్ని అందించగా, శ్రీ సుమన్ సర్కార్ ముఖ్య అతిథిని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూసీఐఎల్, అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఏఎండీ, బార్క్, ఎస్ఎంఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు. ముఖ్య హాజరీలు శ్రీ సోంజోయ్ ఛటర్జీ, డా. బి. నవీన్ రెడ్డి, వాసుదేవ్ రెడ్డి, ఎల్.రాజేష్, కె.నాగరాజు, జె.డి. కన్నన్, శ్రీను బి., రవి, మోహన్ రెడ్డి, ఎన్.వి.రెడ్డి, ఎండీ మునీర్, గణేష్, సతీష్ బిత్ర, ఎలవరసు, ఓబుల్ రెడ్డి, కిషోర్, హరినాథ్ రెడ్డి , మరియు ఇతరులు. సురక్షితమైన, ఉత్పాదకమైన పని, వాతావరణానికి కార్మికులందరి భద్రత చాలా ముఖ్యమైనదని, కీలకమని సెషన్ నొక్కిచెప్పింది.




# ప్రశాంతంగా చెరువు సాగనీటి సంఘాల ఎన్నికలు

### కూటమి అభ్యర్థి పాటూరి గంగిరెడ్డి నీటి సంఘం అధ్యక్షుడిగా ఎంపిక వైస్ చైర్మన్గా సిపిఐ మండల నాయకుడు కట్ట యానాదయ్య

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలంలోని సాగు తాగునీటి చెరువులకు నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి ఒంటిమిట్ట చెరువుకు సంబంధించిన ఎన్నికలు ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు నిర్వహించారు ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా కూటమి అభ్యర్థి బిజెపి మాజీ మండల అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి ఎంపిక కాగా వైస్ చైర్మన్ గా పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మండల నాయకుడు కట్టా యానాదయ్య ను ఎన్నుకున్నారు అయితే ఒంటిమిట్ట చెరువు కింద ఉన్నటువంటి ఐదవ వార్డ్ వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది. గడువు ముగిసిన ఓటర్లను లోపలకి పంపించారంటూ ఓ వర్గం ఆందోళన వ్యక్తం చేసింది. దీనితో ఇరు వర్గాల మధ్య గొడవ పెరిగింది. సిఐ బాబు, ఎస్ఐ శివప్రసాద్ పోలీసులు కల్పించుకుని ఇరువర్గాలను అక్కడినుండి పంపించివేశారు. దీనితో గొడవ సద్దు మణిగింది. మంటపం పల్లి చెరువు, ఒంటిమిట్ట చెరువు, చింతరాజుపల్లి చెరువు, గంగుల చెరువు ల నీటి సంఘాలకు ఎన్నికలను నిర్వహించారు. చింతరాజుపల్లి, మండపం పల్లి, గంగల చెరువు నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. మంటపం పల్లి చెరువుకు అద్దలూరు స్వర్ణమ్మ, చింత రాజు పల్లి చెరువుకు అబ్బన్న గారి కొండయ్య, గంగుల చెరువుకు కట్ట రమణలు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కాగా ఒంటిమిట్ట చెరువు నాలుగు, ఐదు వార్డులకు అభ్యర్థులు పోటీ పడ్డారు. నాలుగో వార్డులో చెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా పోటీపడుతున్న గంగిరెడ్డి సమీప ప్రత్యర్థి చిన్న పోలు వెంకటసుబ్బారెడ్డి పై విజయం సాధించారు. 5వ వార్డు లో బాబూ సాహెబ్ పై పల్లె గంగమ్మ విజయం సాధించారు. దీనితో కూటమి అభ్యర్థి పాటూరు గంగిరెడ్డి ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగింది అలాగే వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య, ఎంపిక చేసినట్టు ఎన్నికల అధికారి తెలియజేశారు ఎన్నిక అయిన వీరికి టిడిపి,ఎన్డీఏ కూటమి సభ్యులు నాయకులు అభినందనలు తెలిపారు.

# వైయస్ కంచుకోటను కూకటివేళ్లతో పెకలించాం: 20 సంవత్సరాల చరిత్రను తిరగరాశాం

### ఇక ఏ ఎలక్షన్ లో అయిన పులివెందులలో హవా మాదే

### మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



వైయస్ కంచుకోటను కూకటివేళ్లతో పెకలించామ ని, 20 సంవత్సరాల పులివెందుల చరిత్రను తిరగరాశామని, ఏ ఎన్నిక కైనా పులివెందులలో హవా మాదేనని , మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. శనివారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మీరు చూపించిన ప్రజాస్వామ్యాన్ని ఈ రోజు మేము చూపించాం. దమ్ముంటే ఇకపై పులివెందులలో జరిగే ఏ ఎన్నికల కైనా మీ పార్టీ వారు నిలబడి ఎదుర్కొనే సత్తా మీకు ఉందా అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి బీటెక్ రవి సవాల్ విసిరారు. ఆనాడు మీరు మీ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని మీ ప్రజాస్వామ్యం అంటే ఏందో మాకు చూపించారన్నారు. లోకల్ బాడీ ఎలక్షన్లలో టిడిపి నాయకులను నామినేషన్లు వేయకుండా పోలీసు లను అడ్డం పెట్టుకుని మీకు ఇష్టం వచ్చినట్టు చేశా రన్నారు.ఈరోజు మీ జగన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్నే మేము మీకు చూపించామన్నారు. వేములలో ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఈమాత్రం ఎలక్షన్లు ఎందుకు జరపాలని సిగ్గులేకుండా మాట్లాడారన్నా రు. ఎలక్షన్లలో గెలవలేని దద్దమ్మలు అని అన్నారు. మరి ఆనాడు మమ్మల్ని ఎలక్షన్లలో పాల్గొనివ్వకుం డా చేసిన వాళ్లను దద్దమ్మలే అంటారు కదా, మీరు ఎలక్షన్లు జరిపితే ప్రజాస్వామ్యం ఈరోజు మేం జరిపిన ఎలక్షన్ లు అప్రజాస్వామ్యమా .. ఒక దద్దమ్మలాగా ఎంపీ మాట్లాడిన తీరు హాస్యాస్పదం గా ఉంది అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి మీడియా వారితో ఇంకా మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు పోలీసులు అడ్డం పెట్టుకుని మమ్మల్ని నామినేషన్లు కూడా వేయనీలేదని సిగ్గుమాలిన మాటలు మాట్లాడారన్నారు. ఇప్పుడు నేను అదే అడుగుతున్న మీకు ఆనాడు దమ్ము లేక పోలీసు లను అడ్డం పెట్టుకుని మమ్మల్ని నామినేషన్ కూడా వేయనీయలేదు అన్నారు. ఆనాడు మీరు చూసిన బీటెక్ రవి వేరు, ఈనాడు మీరు చూస్తున్న బీటెక్ రవి వేరు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని ఇబ్బందులు పెట్టిన కూడా మా పార్టీ అభ్యర్థులు ధైర్యంగా నామినేషన్లు వేయడానికి ముందుకు వచ్చారన్నారు. ఈరోజు మీ పార్టీ నాయకులు నామినేషన్లు వేయడానికి కూడా ముందుకు రావడానికి సాహసించ లేదన్నారు. మీ నాయకులు పోటీ చేసేందుకు తహశీల్దార్ కార్యాల యం వద్ద కూడా రాలేకపోవడంతో మీ అధినేత జగన్ రెడ్డి సిగ్గు లేకుండా సాగునీటి ఎన్నికలను బాయ్ కాట్ చేశామని గొప్పగా చెప్పుకుంటున్నా రన్నారు.ఇప్పుడే చెప్తున్నా మీకు, మీ నాయకులకు ఏ లోకల్ బాడీ ఎలక్షన్లలో అయిన దమ్ముంటే కాస్కో జగన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డి కి ఇదే నా సవాల్ అన్నారు. ఆనాడు మేము అనుభవించిన బాధను ఈరోజున మీరు కూడా అనుభవిస్తున్నార న్నారు. పులివెందుల నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మీసాలు మేలేస్తున్నార న్నారు. కర్మ సిద్ధాంతం అందరికీ ఒక్కటే. మీ టైం దగ్గరికి వచ్చింది ఈ బీటెక్ రవి దూసుకుపోయే స్పీడ్ ను అడ్డుకోలేరన్నారు. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మమ్మల్ని కంట్రోల్ చేస్తున్నాడు కాబట్టి ఈ చిన్న ట్రయల్ చూపించాం. మా ముఖ్యమంత్రి మాకు ఫుల్ పవర్స్ ఇస్తే మీకు సినిమా చూపిస్తామ న్నారు. ఆనాడే నేను పులివెందుల ఇంచార్జ్ తీసుకునేటప్పటికీ మా కార్యకర్తలకు ఒకటే మాట చెప్పాను పులివెందులలో మీసం మేలేసి నేను తెలుగుదేశం కార్యకర్తను చెప్పుకునే స్థాయికి తెస్తానని, ఈనాడు వారు చెప్పుకునే స్థాయికి తెచ్చానన్నారు. నీటి సంఘాల ఎన్నికల తీరును ప్రజలు అందరూ ఆనాడు వాళ్లు చేశారు, ఈరోజు వీళు చేశారు తప్పేముంది అని ప్రజలు అనుకుంటు న్నారు అన్నారు. తొందరలో జరగబోయే మున్సిప ల్ ఎన్నికలలో ఏ విధంగా పోటీ చేస్తారో నేను చూస్తా అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి తెలుగుదేశం నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతు న్నారంటూ కలెక్టర్ కు లేఖ రాయడం చూస్తుంటే హాస్యాస్పదం గా ఉందన్నారు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా మా పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని, మీ నాయకులను కార్యకర్తలను సిద్ధం చేసుకోవాలని బీటెక్ రవి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల రాఘవరెడ్డి,టిడిపి నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మైనార్టీ నాయకులు రహంతుల్లా, తెలుగుదేశం నాయకులు సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వివేకా పీఏ ప్రైవేట్ కేసుపై కొనసాగుతున్న విచారణ

ప్రజాభూమి, పులివెందుల



మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్యకేసులో తనను వేధిస్తున్నారని వివేక పీఏ కృష్ణారెడ్డి దాఖలు చేసిన ప్రైవేట్ కేసుపై కొద్ది రోజుల నుంచి విచారణ కొనసాగుతుంది అందులో భాగంగా శనివారం జనార్దన్ రెడ్డి,బయపు రెడ్డి ల తో పాటు మరికొంత మందిని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ మురళి నాయక్ విచారణ చేపట్టారు . అప్పటి సిబిఐ అధికారి రామ్ సింగ్ బెదిరిస్తున్నారని పులివెందు ల కోర్టులో కృష్ణారెడ్డి ఫిర్యాదు చేయడం చేశారు. కోర్టు కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించడం తో కోర్టు ఆదేశాల మేరకు గత ఏడాది డిసెంబర్ 15న మాజీమంత్రి వైయస్ వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్ రెడ్డి, సీబీఐ ఎస్పీ రాంసింగ్ పులివెందుల పోలీసులు కేసు నమోదు చేసినారు. ఈ కేసు కు సంబంధించి వారిపై ఛార్జ్ షీట్ కూడా పోలీసులు కోర్టు లో దాఖలు చేసిన విషయం తెలిసిందే. కానీ గత ప్రభుత్వంలో పోలీసులు ఈ కేసు పై సరైన విచారణ లేకుండా చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందని ఆరోపణలు రావడం తో ఈ కేసు పై పూర్తి విచారణ చేయాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఆదేశించడంతో పోలీసులు మళ్లీ దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసుకు సంబంధించి సాక్షులకు సీఆర్పీసీ 160 కింద నోటీసులు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈనెల 7 న లాయర్ ఓబుల్ రెడ్డి, భరత్ కుమార్ యాదవ్ , రఘునాథరెడ్డి , ఇ సీ సురేంద్ర నాథ్ రెడ్డి , మూలి రాజేష్ కుమార్ రెడ్డి, ప్రభావతమ్మ, వీఆర్వో మహేశ్వర్ రెడ్డి లు వ్యక్తిగత కారణాలవల్ల వైఎస్ మనోహర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి లు విచారణకు హాజరు కాలేదు. ఉదయం 10 గంటలకు జనార్దన్ రెడ్డి హాజరు కావడంతో డీఎస్పీ విచారణ చేపట్టారు.

# విడాకుల కోసం వచ్చి... లోక్ అదాలత్ లో ఒక్కటైన దంపతులు...!

### -భార్యా,పిల్లలను బాగా చూసుకోవాలని సూచించిన న్యాయమూర్తి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




భార్య తన నుండి దూరంగా ఉంటుందని, ఆమె నుండి తనకు విడాకులు మంజూరు చేయించాలని కేసు దాఖలు చేసిన భర్త శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ కు వచ్చి తిరిగి తాము కలిసి కాపురం చేస్తామని న్యాయమూర్తి ఎదుట పేర్కొన్న సంఘటన జరిగింది. ఇందుకు సంబంధించి వారి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం మండలం సి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ, అమర నారాయణ ల వివాహం గత 2018లో పెద్దలు నిర్ణయించి జరిపించారు. వీరికి ప్రణయ్ కుమార్, భవిష్య నందన్ అని ఇద్దరు మగ పిల్లలు కలిగారు. అయితే అప్పటివరకు సాఫీగా సాగిన సంసారంలో ఒకసారిగా కలతలు చోటు చేసుకున్నాయి. దీంతో ఈశ్వరమ్మ తన పిల్లలను తీసుకొని భర్త నుండి దూరంగా పుట్టింటికి వెళ్ళిపోయింది. రెండు సంవత్సరాలైనా భార్య కాపురానికి రాకపోవడంతో అమర్ నారాయణ న్యాయవాది సందీప్ ను సంప్రదించి కోర్టులో విడాకుల మంజూరు చేయించాలని కేసు దాఖలు చేశారు. ఇందుకు సంబంధించి సమన్లు కోర్టు ద్వారా ఈశ్వరమ్మకు వెళ్లడంతో ఆమె న్యాయమూర్తిని సంప్రదించింది. తాము ఇరువురు కలిసి ఎలాంటి కలతలు లేకుండా, సాఫీగా కాపురం చేసుకుంటామని పేర్కొన్నారు. దీంతో అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ భార్యాభర్తలు ఇరువురిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. భార్యా పిల్లలు దూరంగా ఉండటం వల్ల చోటుచేసుకునే మానసిక ఇబ్బందుల గురించి వివరించడంతో ఇరువురు కలిసి జీవనం సాగించేందుకు నిర్ణయించుకున్నారు. ఇదే విషయాన్ని న్యాయమూర్తి ఎదుట చెప్పడంతో న్యాయమూర్తి కంపల్లె శైలజ వారి ఇరువురిని అభినందించారు. ఈ మేరకు వారి ఇరువురు కలిసి కాపురం చేస్తామని లిఖితపూర్వకంగా తెలియజేయడంతో ఆ పత్రాన్ని న్యాయమూర్తి కం పల్లె శైలజ తదితరులు అందజేశారు. విడాకులు తీసుకుని విడిపోదామని వచ్చిన దంపతులు కలిసి కాపురం చేస్తామని ముందుకు రావడం పట్ల అటు న్యాయమూర్తులు ఇటు న్యాయవాదులు అభినందించారు

## అన్నమ్మ మాతను చూతము రారండి

### వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ రమానందన్.

ప్రజాభూమి, లేపాక్షి:



బెంగళూరు గ్రామ దేవత అన్నమ్మ మాతను చూచేందుకు భక్తులు చోళ సముద్రం గ్రామానికి తరలిరావాలని లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రామానందన్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు అన్నమ్మ మాతను భక్తజన సందోహం మధ్యన మేళ తాళాలతో చోళ సముద్రం గ్రామంలో వెలసిన చౌడేశ్వరి దేవి ఆలయానికి తీసుకురావడం జరుగుతుందన్నారు. నాలుగు రోజులపాటు చోళ సముద్రం గ్రామంలో అన్నమ్మ మాత ఉంటుందన్నారు. ఈ నాలుగు రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ పేర్కొన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు చిలమత్తూరు, హిందూపురం రూరల్ ప్రాంతంలో మైకు ద్వారా ప్రచారం చేయడం జరుగుతోంది. గత ఏడాది అమ్మవారిని చోళ సముద్రం గ్రామానికి తీసుకురావడం జరిగింది. గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ పేర్కొన్నారు. శనివారం చౌడేశ్వరి దేవి ఆలయాన్ని రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలను అందజేస్తామని రమానందన్ పేర్కొన్నారు. నాలుగు రోజులపాటు అమ్మవారి సుందర రూపాన్ని దర్శించుకుని అన్నమ్మ మాత కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు రమానందన్ భక్తులను కోరారు.

ప్రజాభూమి



# పాత్రికేయులపై దాడిని నిరసిస్తూ ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పులివెందుల నియోజకవర్గం వేముల మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కు వెళ్లిన సాక్షి టివి శ్రీనివాసులు, కెమెరామెన్ రాము, సాక్షి పత్రిక రిపోర్టర్ రాజారెడ్డిలపై కొంత మంది మూకుమ్మడిగా దాడి చేసి గాయపరచడాన్ని ఖండిస్తూ శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులపై దాడి చేయడమే కాకుండా కెమెరాలను, సెల్ ఫోన్లను లాక్కొని పగులగొట్టడం తీవ్రంగా పరిగణించి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుపై దాడులపై నియంత్రణ కమిటీలను ప్రభుత్వం వెంటనే నియమించాలని. రాష్ట్రంలో పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హిందూపురం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సాగునీటి సంఘ ఎన్నికలు

## - అన్ని సంఘాలు ఏకగ్రీవమే

ప్రజాభూమి, హిందూపురంటౌన్



హిందూపురం నియోజకవర్గంలో పాటు పరిగి మండల వ్యాప్తంగా ఉన్న సాగు నీటి ఆయకట్టు సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. హిందూపురం నియోజకవర్గం లో హిందూపురం రూరల్ మండలం 21, లేపాక్షి 14, చిలమత్తూరు 9, తో పాటు పెనుగొండ నియోజకవర్గం పరిగి మండల వ్యాప్తంగా ఉన్న 9 సాగు నీటి ఆయకట్టు సంఘాల ఎన్నికలు అధికారుల పర్యవేక్షణలో జరిగాయి. అన్ని ప్రాంతాలలోనూ అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలపై నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యోగానంద్ మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గం లోని మూడు మండలాలతో పాటు పరిగి మండల వ్యాప్తంగా 53 సాగునీటి సంఘాల ఎన్నికలకు 700 మంది సిబ్బందిని నియమించడంతో పాటు హిందూపురం తహసిల్దార్ వెంకటేశు, డిప్యూటీ తహసిల్దార్లు మైనుద్దీన్, హారతి, ఇరిగేషన్ శాఖ జేఈలు మొత్తం 10 మంది అధికారుల పర్యవేక్షణలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ముందస్తుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

## -కర్ణాటక మద్యం, ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనంతపురం జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ పి. నాగమద్దయ్య ఆదేశాల మేరకు హిందూపురం ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శనివారం విస్తృత దాడులు నిర్వహించి కర్ణాటక మద్యం, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. లేపాక్షి నుండి నగరిగెరకు వెళ్లే ప్రధాన రహదారిలో హంద్రీనీవా బ్రిడ్జి వద్ద కల్లూరు కు చెందిన బోయ రమేష్, అలాగే పట్టణ పరిధిలోని శ్రీ కంఠపురం వద్ద షేక్ హైదర్ లను అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగిందన్నారు. అలాగే వారి నుండి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీనికి తోడు కర్ణాటక రాష్ట్రానికి చెందిన 7 బాక్సుల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లిస్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.5,50,000 ఉంటుందన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, సతీష్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సీఐ వివరించారు.

# బాలయ్య ఇలాఖాలో క్లీన్ స్వీప్!

## - 45 సాగునీటి సంఘాల ఏకగ్రీవం!!


ప్రజాభూమి, హిందూపురం



హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని 45 సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. ప్రతిపక్ష వైసిపి నుండి ఏ ఒక్కరూ పోటీకి రాకపోవడంతో టిడిపి వర్గీయుల ఎన్నిక నామమాత్రం అయింది. కొన్నిచోట్ల తెలుగుదేశం పార్టీ వర్గీయుల నడుమ పోటీ నెలకొన్నప్పటికీ ఏకంగా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జోక్యం చేసుకొని ఫోన్లో మంతనా లు సాగించి ఏకగ్రీవానికి దోహదపడ్డారు. ఇందు కోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు అత్యంత సన్నిహితంగా ఉంటున్న సురేంద్రబాబు, శ్రీనివాసరావు, పీఏ బాలాజీ లు స్థానిక టిడిపి నేతలతో సమన్వయం కుదిర్చి సాగునీటి సంఘాల ఏకగ్రీవానికి దోహదపడ్డారు. ఎలాంటి వివాదాలు లేకుండా మొత్తం నియోజకవర్గ పరిధిలో అన్ని సాగునీటి సంఘాలను కైవసం చేసుకోవడం పట్ల టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం నింపుతోంది.

# రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో 60 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై బాలాజీ నాయక్ తెలిపారు. గుర్తుతెలియని ఆ వ్యక్తి 13వ తేదీ రాత్రి హిందూపురం-దేవరపల్లి రైల్వే స్టేషన్ ల మధ్య రైల్వే ట్రాక్ పై గాయాలతో ఉండగా విధి నిర్వహణలో ఉన్న లోకో పైలెట్ సమాచారం ఇచ్చారన్నారు. దీంతో సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించగా అప్పటికి ఆ వ్యక్తి మృతి చెందినట్లు చెప్పారు. మృతుని జేబులో ఎలెక్ట్రికల్ టెస్టర్, ఇన్సులేషన్ టేపు, బ్లేడు ఉన్నాయన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై బాలాజీ నాయక్ తెలిపారు. మృతుడి ఆనవాళ్లు, ఆచూకీ తెలిసిన వ్యక్తులు హిందూపురం రైల్వే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఆయన కోరారు.

# మండలంలో ఏకగ్రీవంగా ఆయకట్టు సంఘం ఎన్నికలు

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు.

ప్రజా భూమి, లేపాక్షి:



లేపాక్షి మండల పరిధిలోని 14 ఆయకట్టు సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఎంపీడీవో నరసింహామూర్తి, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఆయకట్టు ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఎలాంటి సమస్యలు తలెత్త కుండా అధికారులతో పాటు పోలీసులు కూడా ముందస్తు చర్యలు తీసుకున్నారు. శనివారం నిర్వహించిన ఆయకట్టు సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవంగా అధ్యక్ష, కార్యదర్శులను ఎంపిక చేశారు. లేపాక్షి పెద్ద చెరువు అధ్యక్షులుగా సిటి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా పప్పూరమ్మ, చిన్న చెరువు అధ్యక్షులుగా పరిగి సంజీవప్ప, ఉపాధ్యక్షులుగా నారాయణప్పలను చెరువు సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ లతోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు, సిరివరం చెరువుకు అధ్యక్షులుగా సిరివరం ఆవుల రెడ్డి, ఉపాధ్యక్షులుగా మానేపల్లి లక్ష్మీనరసమ్మ లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. చోళ సముద్రం చెరువు కు అధ్యక్షులుగా సరోజమ్మ, ఉపాధ్యక్షులుగా నరసింహమూర్తి, ఉప్పరపల్లి చెరువుకు అధ్యక్షులుగా శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా ఆనంద్ కుమార్, కల్లూరు చెరువుకు అధ్యక్షులుగా క్రిష్టప్ప, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, కొండూరు చెరువుకు అధ్యక్షులుగా సురేష్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ ప్ప, పులమతి చెరువు సంఘం అధ్యక్షులుగా ఇబ్రహీం సాబ్, ఉపాధ్యక్షులుగా చిన్న అంజన రెడ్డి, ఓబులాపురం చెరువు అధ్యక్షులుగా అంజినప్ప, ఉపాధ్యక్షులుగా నరసప్ప, మైదుగోళం చెరువు అధ్యక్షులుగా రామి రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆది లక్ష్మమ్మ, తిమ్మగానిపల్లి చెరువు అధ్యక్షులుగా నరసప్ప, ఉపాధ్యక్షులుగా తిప్పన్న, కంచి సముద్రం చిన్న చెరువు అధ్యక్షులుగా అశ్వర్థరెడ్డి, ఉపాధ్యక్షులుగా వి. నరసింహప్ప, కంచి సముద్రం పెద్ద చెరువు అధ్యక్షులుగా గంగాధరప్ప, ఉపాధ్యక్షులుగా బయన్నపల్లి శంకర్ రెడ్డి లను చెరువు సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అయితే విభూతిపల్లి చెరువు అధ్యక్షులుగా మొదట మూడేళ్ల పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన హరీష్, ఆ తర్వాత రెండేళ్ల పాటు భారతీయ జనతా పార్టీకి చెందిన బాబు ప్రసాద్, ఉపాధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీకి చెందిన శేఖర్ మొదటి 3 సంవత్సరాలు, పెద్దన్న ఆ తర్వాత రెండు సంవత్సరాలు ఉండేవిధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు సిరివరం క్రిష్టప్ప, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, మైదుగోళం సర్పంచ్ రామచంద్రారెడ్డి, టిడిపి నాయకులు మూర్తి, ఖలీల్ లతోపాటు పలువురు పాల్గొన్నారు. మండల కేంద్రమైన లేపాక్షిలో చెరువు సంఘం అధ్యక్ష, కార్యదర్శుల తోపాటు టిడిపి కన్వీనర్ జయప్ప, టిడిపి నాయకులు ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్, డైరీ శ్రీ రామప్ప, నరసిం హారెడ్డి తదితరులు ఊరేగింపుగా వెళ్లి లేపాక్షి లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# రాజీమార్గం ఎంతో ఉత్తమం

## -జాతీయ మెగా లోక్ అదాలత్ లో 305 కేసులు పరిష్కారం

## అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్





కక్ష దారులు కోర్టులు, పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరిగి ఇబ్బందులకు గురి కాకుండా రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం ఎంతో ఉత్తమమని అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ పేర్కొన్నారు. స్థానిక న్యాయస్థానంలో శనివారం సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి లతో కలిసి అదనపు జిల్లా జడ్జి జాతీయ మెగా లోక్ అదాలత్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల కక్షలకు, ఘర్షణలకు తావు లేకుండా ఉంటుందన్నారు. అదే విధంగా లోక్ అదాలత్ లలో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఆర్థిక భారం కూడా ఉండదని ఆమె తెలిపారు. కక్ష దారులు ఆయా ఇబ్బందులకు గురికాకుండా నేరుగా కోర్టుకు వచ్చి కేసులను రాజీమార్గం ద్వారా ఎలాంటి సమస్యలు ఉండమన్నారు. ఇందులో భాగంగా మూడు ప్రత్యేక బెంచ్ లను ఏర్పాటు చేసి 305 కేసులను పరిష్కరించారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి 43 కేసులను పరిష్కరించి నిందితులకు రూ. 88 వేల అపరాధ రుసుం విధించారు. అదే విధంగా అక్రమ మద్యం రవాణా కేసులు 93 పరిష్కరించి నిందితులకు రూ. 4,23,160 జరిమానా విధించారు. అదేవిధంగా 84 ఐపిసి కేసులకు సంబంధించి రూ.11,400 జరిమానా విధించారు. దీనికి తోడు రెండు ప్రమాద బీమా కేసులు పరిష్కరించి బాధితులకు రూ.15,50,000 ఇప్పించగా 27 సివిల్ కేసులను పరిష్కరించారు. అదేవిధంగా బ్యాంకులకు బకాయిలు ఉన్న బాధితుల నుండి రూ.18,26,400 చెల్లింప చేయడం జరిగింది. దీనికి తోడు ఒక క్రిమినల్ రివిజన్ కేసు కు సంబంధించి బాధితులకు రూ.6,50,000 చెల్లింప చేయడం జరిగింది. దీనికి తోడు 24 చిన్నపాటి తగాదా కేసులను పరిష్కరించి బాధితులకు రూ.10,900 జరిమానా విధించారు. హాజరైన కక్షిదారులకు, న్యాయవాదులకు కెనరా బ్యాంక్ సహకారంతో భోజన సౌకర్యం కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో లోక్ అదాలత్ సభ్యులు సుదర్శన్, సంతోషి కుమారి, కళావతి, వేణుగోపాల్, గోపాలకృష్ణ, అంజనమ్మ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, ఏపీపీలు ఇందాద్, నగేష్ లతోపాటు ఆయా బ్యాంకుల మేనేజర్లు, న్యాయవాదులు, లోక్ అదాలత్ సిబ్బంది శారద, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# మీకు ఇవి పదవులు కాదు.. బాధ్యతలు

## సాగునీటి సంఘం నూతన సభ్యులకు పరిటాల శ్రీరామ్ ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

## -సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంపై హర్షం

## -రైతులకు ఉపయోగపడే విధంగా మీ పని తీరు ఉండాలని దిశా నిర్దేశ్యం

ప్రజాభూమి, రాప్తాడు



రాప్తాడు నియోజకవర్గంలో 27చెరువులు, 5సాగునీటి వినియోగదారుల సంఘాలు మొత్తం 32సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవం కావడంపై ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టీసీ మెంబర్లకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఎన్నికలు జరిగిన నేపథ్యంలో వారు మాట్లాడుతూ తాజాగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టీసీ మెంబర్లు తమకు వచ్చినవి పదవులుగా భావించవద్దని.. అవి బాధ్యతలన్నది మర్చిపోవద్దన్నారు. ప్రతి చెరువుకు వర్షాధార నీటితో పాటు, సాగునీటి కాలువల ద్వారా ఎంతవరకు నీళ్లు వస్తాయి అన్న విషయాలు తెలుసుకోవడంతోపాటు ఇంకా ఏమైనా చేయాలా అన్నది ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకొని మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయకట్టు రైతులు ఏఏ పంటలు వేసుకుంటున్నారు.. వారి ఇబ్బందులు ఏంటన్నది కూడా తెలుసు కోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించిన విధంగా మనం పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు సాగు నీరు అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని వివరించారు. చెరువులకు నీరు వచ్చిన తర్వాత అవి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత సభ్యుల మీద ఉంటుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎన్నికలు ఏకగ్రీవం కావడం శుభ పరిణామమన్నారు. గ్రామాల్లో అంతా కలసి కట్టుగా ఉంటూ.. పంటలు సాగు చేసుకోవాలని పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు .

# పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలను విడుదల చేయాలి

## -ప్రగతి శీల విద్యార్థి సంఘం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు గత ఏడు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు కేశవ, శ్రీరాములు, మూర్తి, నరసింహులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వసతి గృహాలు 2733 ఉండగా వీటిలో 3,13,695 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు పూర్తి కావస్తున్నా వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ చార్జీలు నేటి వరకు విడుదల కాలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో నెల నెలా ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ బిల్లులు విడుదల కాకపోవడంతో ప్రతి నెలా అప్పులు చేసి హాస్టల్స్ నిర్వహించడం వార్డెన్లకు భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత విద్యా సంవత్సరం మూడు నెలల వరకు కొన్ని హాస్టల్స్ కు బిల్లులు విడుదల కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం చలికాలం ప్రారంభ మవుతున్న నేపథ్యంలో హాస్టళ్లలో చదువుతున్న ప్రతి విద్యార్థికి బెడ్ సీట్లు, మూడు జతల యూనిఫాము, ప్లేట్లు, పెట్టెలు, బకెట్లు,మగ్గులు కూడా అందించాలని, హాస్టల్ ల నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రక్క రాష్ట్రం తెలంగాణలో తరహాలో ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు రూ.2500 మెస్ చార్జీలు పెంచి గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లు వెంటనే విడుదల చేసి హాస్టల్ అధికారులను అప్పుల బాధల నుండి ఉపశమనం కల్పించాలని కోరారు. తక్షణం ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బిల్లులు త్వరలో మెస్ బిల్లులు విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు జగదీష్,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# సెలవు రోజులలో తరగతులు నిర్వహించే కళాశాలపై చర్యలు తీసుకోవాలి-ఎస్.ఎఫ్.ఐ నాయకుల డిమాండ్

ప్రజాభూమి,హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. రెండో శనివారం సెలవు దినం అయినప్పటికీ పలు కళాశాలలు తరగతులు నిర్వహిస్తున్నారు అన్న విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బావావలి ఆధ్వర్యంలో ఆయా కళాశాల వద్దకు వెళ్లి బంద్ చేయించారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తూ మానసిక వేధిస్తున్న కళాశాలపైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు నిబంధనలు పాటించని విద్యాసంస్థల పైన చర్యలు తీసుకుంటామని పత్రికా ప్రకటనలు ఇస్తున్నారే తప్పా నిబంధనలు పాటించని విద్యాసంస్థల పైన స్పందించి చర్యలు తీసు కోవడంలో నిర్లక్ష్యం గా విద్యాశాఖ అధి కారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, హుసేన్, విశ్వనాథ్ ,హుస్సేన్, ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677